# సాగునీటి సంస్థల బలోపేతానికి కార్యాచరణ

## నిధుల సమీకరణకు కొత్త ప్రణాళిక

## మంత్రి ఉత్తమ్ వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** సాగునీటి సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో సాగునీటిసంస్థల ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, రుణాల పునర్వ్యవస్థీకరణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆ శాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, ఈఎన్సీ రమేశ్‌బాబు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ..'సంస్థల రుణభారం తగ్గించి, తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణాలు సమీకరించేలా 10రోజుల్లో సమగ్రఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలి. రాష్ట్ర బడ్జెట్‌పై ఆధారపడకుండా సాగునీటి సంస్థలకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించేందుకు కొత్త ఆర్థిక నమూనాలను రూపొందించాలి. ప్రాజెక్టులకు సంబంధించిన ఖాళీ భూముల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం లేదా

- మిగతా 5లో...

పెన్ పవర్
తెలంగాణ రౌండప్








# ఆరు నెలల తహశీల్దార్..!

# ప్రభుత్వ భూమికి నాలా కన్వర్షన్..!




## రెవెన్యూ నిర్లక్ష్యమా..? ఏడీ సర్వేయర్ చేతివాటమా..?

దాదాపు దశాబ్ద కాలంలో ఎందరో తహశీల్దార్లు చేయలేనిది.. కేవలం ఆరు నెలల్లోనే ఓ మహిళా తహశీల్దార్ చేసి చూపించారా..? అంటే అవుననే సమాధానం వస్తుంది.. సుమారు రూ.15-20 కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి 'నాలా కన్వర్షన్' స్థానికంగా సంచలనం రేపుతోంది.. ఇప్పటికే పట్టా భూమి పేరుతో, 7,545 గజాల ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్‌లు చేయగా..! అసలు మిగులు భూమిలేని సదరు సర్వే నెంబర్ 328 పేరుతో.. సర్వే నెం.329 ప్రభుత్వ భూమిలో ఏడీ సర్వేయర్ తప్పుడు సర్వే నిర్వహించడం గమనార్హం..! 2017 నుంచి 2023-24 వరకు పలుమార్లు, అక్రమ నిర్మాణాలు కూల్చిన అధికారులే.. ఇప్పుడు అదే భూమికి నాలా కన్వర్షన్ ఎలా చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు..?

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 19:

-4లో

- ప్రభుత్వ భూమిని- పట్టాభూమిగా సృష్టించిన ఏడీ సర్వేయర్..?
- అదే ప్రభుత్వ భూమికి నాలా కన్వర్షన్ చేసిన గత మహిళా తహశీల్దార్..!
- సర్వే నెం.328 పట్టా భూమి పేరిట..! 329 ప్రభుత్వ భూమికి ఎసరు..?
- 328 పట్టా భూమిలో ఉన్నదే 10.39 ఎకరాలు.. అదనంగా 7545 గజాలు కబ్జా..
- సముద్రంలా సర్వే నెం.329 ప్రభుత్వ స్థలం..! ద్వీపంలా 328 పట్టాభూమి..!
- రీ సర్వేల పేరుతో కనుమరుగవుతున్న సర్కారు భూములకు రక్షణేది..?
- 2017-2023-24లో 3 సార్లు కూల్చేసిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు..!

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు నేడు శ్రీకారం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధానిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. అల్పాదాయ వర్గాల(ఎల్ఐజీ) ప్రజలకు లక్ష ఇళ్లను నిర్మించి ఇవ్వడానికి కావాల్సిన కార్యాచరణను సోమవారం సచివాలయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లు ప్రారంభించనున్నారు. ఇళ్ల దరఖాస్తు విధానం, అర్హతలు, మార్గదర్శకాలతోపాటు బ్రోచర్‌ను వారు విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో గ్రేటర్ హైదరాబాద్ మినహాయించి 32 జిల్లాల పరిధిలో సుమారు 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే ఇందులో 2లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. రెండో విడతలో (ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో) రాష్ట్రంలో 2.50 లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీనికి తోడు క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ప్రజలకు అదనంగా మరో లక్ష ఇళ్లను కట్టిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే క్యూర్ పరిధిలోని ఇబ్రహీంపట్నం, ఉప్పల్, ఎల్బీనగర్, మల్కాజిగిరి, మేడ్చల్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్, నాంపల్లి, పటాన్‌చెరుతోపాటు ఇతర ప్రాంతాల్లో అనువైన స్థలాలను గుర్తించారు.

- మిగతా 5లో...

## అవినీతిని..నిర్మూలిస్తే ఉచితాలు సాధ్యమే: కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** అవినీతిని..నిర్మూలిస్తే ప్రజలకు ఉచిత విద్య, వైద్యం వంటి పథకాలు అమలు చేయడం సాధ్యమేనని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో నిర్వహించిన పాంచజన్య సంకల్పసభలో కవిత మాట్లాడుతూ.. "ప్రపంచ మేధావులతో మాట్లాడి పాంచజన్య పేరుతో ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం వంటి పథకాలతో ప్రజల ముందుకొచ్చాం. ఉచిత విద్య, వైద్యం సాధ్యం కాదని పలువురు నాయకులు విమర్శిస్తున్నారు. అవినీతిని నిర్మూలిస్తే.. ఇప్పుడున్న రాష్ట్ర బడ్జెట్‌తోనే వాటిని అమలు చేయవచ్చు.

- మిగతా 5లో...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
పరతులు వర్తిస్తాయి







# కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య..!

### -గదిలో తుప్పుపట్టిన తుపాకీ, మూడు రౌండ్లు బుల్లెట్‌లు లభ్యం..

దుండిగల్, పెన్ పవర్, జూలై 19: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేటలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతానికి చెందిన తూమటి వెంకట్రావు (36), ప్రణీత్ ప్రణవ్ కన్‌స్ట్రకన్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.. వెంకట్రావుకు సుమారు పదేళ్ల క్రితం వివాహం కాగా, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిసింది. గత రెండేళ్లుగా భార్యతో కుటుంబ కలహాలు కొనసాగుతున్న నేపథ్యంలో అతను కుటుంబానికి దూరంగా మల్లంపేటలోని శ్రీ బాలాజీ అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.. రెండు నెలల క్రితం ఒంటరిగా ఉంటున్న తన తమ్ముడిని, కుటుంబ సభ్యులతో కలిసి తన వద్దకు రావాలని వెంకట్రావు కోరినట్లు సమాచారం.. దీంతో అతని తమ్ముడు రాము కుటుంబ సభ్యులతో కలిసి మల్లంపేటలోని వెంకట్రావు నివాసంలో ఉంటున్నాడు.. వారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో వెంకట్రావు గది తలుపు తీయకపోవడంతో అతని తమ్ముడు రాముకు అనుమానం వచ్చింది. కిటికీలో నుంచి చూడగా వెంకట్రావు ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు పోలీసులు తెలిపారు..


- దుండిగల్ పియస్ పరిధి మల్లంపేటలో ఘటన..
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు..
- ఫ్యాన్‌కు ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య..!
- తలుపు తీయకపోవడంతో కిటికీలోంచి చూసిన తన తమ్ముడికి షాక్..!
- బ్యాగులో తుప్పుపట్టిన కంట్రీమేడ్ తుపాకీ మూడు రౌండ్లు స్వాధీనం..

-5లో

అక్రమ నాలా కన్వర్షన్‌కు గురైన సర్వే నెం.329 ప్రభుత్వ భూమి ఇదే..



ఆక్రమిత 329 ప్రభుత్వ స్థలంలో 2023 లోనూ ప్రభుత్వ హెచ్చరిక బోర్డు..




# ఆరు నెలల తహశీల్దార్..! ప్రభుత్వ భూమికి నాలా కన్వర్షన్..!

- ప్రభుత్వ భూమిని- పట్టాభూమిగా సృష్టించిన ఏడి సర్వేయర్..?
- అదే ప్రభుత్వ భూమికి నాలా కన్వర్శన్ చేసిన గత మహిళా తహశీల్దార్..!
- సర్వే నెం.328 పట్టా భూమి పేరిట..! 329 ప్రభుత్వ భూమికి ఎసరు..?
- 328 పట్టా భూమిలో ఉన్నదే 10.39 ఎకరాలు.. అదనంగా 7545 గజాలు కబ్జా..
- సముద్రంలా సర్వే నెం.329 ప్రభుత్వ స్థలం..! ద్వీపంలా 328 పట్టాభూమి..!
- రీ సర్వేల పేరుతో కనుమరుగవుతున్న సర్కారు భూములకు రక్షణేది..?
- 2017-2023-24లో 3 సార్లు కూల్చేసిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు..!




## రెవెన్యూ నిర్లక్ష్యమా..? ఏడీ సర్వేయర్ చేతివాటమా..?

దాదాపు దశాబ్ద కాలంలో ఎందరో తహశీల్దార్లు చేయలేనిది.. కేవలం ఆరు నెలల్లోనే ఓ మహిళా తహశీల్దార్ చేసి చూపించారా..? అంటే అవుననే సమాధానం వస్తుంది.. సుమారు రూ.15-20 కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి 'నాలా కన్వర్షన్' స్థానికంగా సంచలనం రేపుతోంది.. ఇప్పటికే పట్టా భూమి పేరుతో, 7,545 గజాల ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్‌లు చేయగా..! అసలు మిగులు భూమిలేని సదరు సర్వే నెంబర్ 328 పేరుతో.. సర్వే నెం.329 ప్రభుత్వ భూమిలో ఏడీ సర్వేయర్ తప్పుడు సర్వే నిర్వహించడం గమనార్హం..! 2017 నుంచి 2023-24 వరకు పలుమార్లు, అక్రమ నిర్మాణాలు కూల్చిన అధికారులే.. ఇప్పుడు అదే భూమికి నాలా కన్వర్షన్ ఎలా చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు..? **మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 19:**







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని గాజులరామారం సర్వే నెం.328 చుట్టూ వెలుగులోకి వస్తున్న పరిణామాలు రెవెన్యూ వ్యవస్థ పనితీరుపై తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయి. రికార్డుల ప్రకారం 10.39 ఎకరాల పట్టాభూమిలో ప్రైవేటు వెంచర్ వెలిసినట్లు చెబుతున్నప్పటికీ, రోడ్లు, ఇతర అభివృద్ధి పేరుతో అదనంగా 7,545 గజాల భూమికి రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.. దీంతో అసలు మిగులు భూమి లేని సర్వే నెం.328 పేరుతోనే.. పక్కనే ఉన్న సర్వే నెం.329 ప్రభుత్వ భూమిలో సర్వే నిర్వహించి పట్టాభూమిగా చూపించే ప్రయత్నం జరిగిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. మరోవైపు సర్వే నెం.329లోని సుమారు 2,000 గజాల ప్రభుత్వ భూమికి కేవలం 6 నెలలు విధుల్లో ఉన్న ఓ మహిళా తహశీల్దార్ 'నాలా కన్వర్షన్' చేయడంపై ప్రజావాణి ఫిర్యాదు చేయడంతో, జిల్లా కలెక్టర్ చెపితేనే చేశానని సదరు ఎమ్మార్వో చెప్పడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ప్రభుత్వ భూమి స్వరూపం, రికార్డులు, సర్వే వివరాలపై పూర్తి స్థాయి పరిశీలన లేకుండానే నాలా కన్వర్షన్ జరిగిందా..? లేక భూ కబ్జాదారుల నుంచి భారీగా ముడుపులు ముట్టాయా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి..

## నిర్మాణాలు కూల్చివేసిన అధికారులే.. 'నాలా కన్వర్షన్' చేశారు..!

కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను అక్రమార్కులకు కట్టబెట్టడంలో ఎల్లప్పుడూ ముందుంటారు అనడానికి ఈ అక్రమ నాలా కన్వర్షన్ ఒక ఉదాహరణ.. 2017 నుంచి 2023-24 మధ్య ఇదేచోట అక్రమ నిర్మాణాలను పలుమార్లు కూల్చేసిన రెవెన్యూ అధికారులే.. ఇప్పుడు అదే భూ వ్యవహారంలో, తప్పుడు ఏడీ సర్వే నివేధిక ఆధారంగా, నాలా కన్వర్షన్‌లకు, కీలక నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలు రావడం, వెనుక అధికారుల 'చేతివాట'మే నని తీవ్ర చర్చకు దారితీస్తోంది.. గతంలో అవినీతి ఆరోపణలపై ఏసీబీ దాడులు జరిగిన అదే అధికారికి, మళ్ళీ అదే విధుల్లో కొనసాగటమే, ఈ తప్పుడు సర్వేలకు ప్రధాన కారణమని స్థానికుల ఆరోపిస్తున్నారు..

## నాలా కన్వర్షన్‌కు జిల్లా స్థాయి అధికారి ఆదేశాలా..?

నాలా కన్వర్షన్ కోసం ఓ జిల్లా స్థాయి ఉన్నతాధికారి నుంచి ఫోన్ వచ్చిందన్న ప్రచారం కొన సాగుతోంది.. ఈ ఆరోపణల్లో నిజమెంత..? ప్రభుత్వ భూమికి నాలా కన్వర్షన్ ఎలా మంజూరైంది..? సంబంధిత ఫైళ్లలో ఏం ఉంది..? సర్వే నెం.328 పట్టా భూమి, సర్వే నెం. 329ల మధ్య భూమి హద్దులు ఎలా మారాయి..? సర్కారు భూమిని ప్రైవేటు భూమిగా అదనపు రిజిస్ట్రేషన్లకు బాధ్యులెవరు..? ప్రభుత్వ భూమి కబ్జాకు గురైతే అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగమే.. ఆ భూమికి అధికారిక పత్రాలు సృష్టించిందా..?కుత్బుల్లాపూర్ భూవ్యవహారంలో తలెత్తుతున్న ఈ ప్రశ్నలకు జిల్లా ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలని కోరుతున్నారు.. ఈ ఆరోపణలే నిజమైతే, ఇది రెవెన్యూ అధికారుల సాధారణ నిర్లక్ష్యం కాదని.. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే భూ కబ్జాలకు మార్గం సుగమం చేశారనే అపవాదు తప్పదని భావిస్తున్నారు.. అందుకే ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, నాలా కన్వర్షన్ ఫైలు నుంచి సర్వే రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, అధికారుల నిర్ణయాల వరకు అన్నింటినీ బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెం.329 ప్రభుత్వ భూమిలో, అక్రమ నిర్మాణాలను, 2017 నుంచి 2024 వరకు పలుమార్లు కూల్చివేసిన రెవెన్యూ అధికారులు.. ఏడు నెలల క్రితం అదే ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కులకు పట్టాభూమిగా కట్టబెట్టడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. నాడు (2017) "విఆర్‌వో"గా అక్రమ కట్టడాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారి రజినికాంత్.. 2023-24 లోనూ, "ఆర్‌ఐ"గా రెండు సార్లు అక్రమ నిర్మాణాలను రజినికాంత్ కూల్చేశారు.. ప్రస్తుతం అదే ప్రభుత్వ భూమిని కుత్బుల్లాపూర్ తహశీల్దార్‌గా 6 నెలల తహశీల్దార్, బాధ్యతా రహితంగా నాలా కన్వర్షన్ చేయడం గమనార్హం.. భూ పరిరక్షణకు అధికారులుగా ఉంటూ, అసలు మిగులు భూమి లేని 328 పట్టా భూమి ఉన్నట్టు, ఏడి సర్వేయర్ ఇచ్చిన తప్పుడు నివేదికను సాకుగా చూపించి, ఆ మహిళా తహశీల్దార్ కబ్జాదారలకు అనుకూలంగా నాలా కన్వర్షన్ చేయడం, అవినీతి అధికారులకు నిదర్శనం.

329 ప్రభుత్వ భూమి నడుమ 328 పట్టా భూమి అక్షాంశ రేఖాంశాల నడుమ..




## చెలిమలో నీటిలా..! ఊరుతున్న సర్వే నెం. 328 పట్టాభూమి..!

ఇది తెలుసా..! మీకు పట్టాభూమికి సంబంధించిన పత్రాలు, మీవద్ద ఉంటే చాలు..! సంబంధిత పట్టాభూమి అక్కడ ఖాళీగా లేకపోయినా..! పక్కనే ప్రభుత్వ భూమి ఉంటే చాలు, చెలిమలో నీటిలా ఊరుతున్న పట్టా భూమి పేరిట, ప్రభుత్వ భూమి అధికారికంగా మీ సొంతం అయినట్టే..! అవును అక్షరాల నిజం..! అసలు పట్టా భూమే లేకపోయినా..! రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని, ఏడీ సర్వేయర్ తన హస్తవాసిని ప్రదర్శించగా..! కుత్బుల్లాపూర్ మండలంలో ఆరునెలల పాటు విధులు నిర్వర్తించిన 'ఓ మహిళా తహశీల్దార్' నిర్వాకం, దాదాపు రూ.15-20 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని, అక్రమార్కులకు కట్టబెట్టింది.. గాజులరామారంలో చర్చనీయాంశంగా మారిని ఈ అంశపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి... కుత్బుల్లాపూర్ మండలంలో ఈ తతంగం రెవెన్యూ అధికారుల చేతివాటాన్ని బట్టబయలు చేస్తోంది..! అయితే షరతులు మాత్రం వర్తిస్తాయట (కండీషన్స్ అప్లై)..



2024లో.. ఆక్రమిత ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ కూల్చిన.. (ఫైల్‌ఫొటో)



2017లో.. అదే 329 ప్రభుత్వ భూమి కబ్జాను కూల్చేస్తున్న ఆర్‌ఐ రజినికాంత్.. (ఫైల్‌ఫొటో)






తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న వెంకట్రావు..

# కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య..!

**-గదిలో తుప్పుపట్టిన తుపాకీ, మూడు రౌండ్లు బుల్లెట్‌లు లభ్యం..**

**దుండిగల్, పెన్ పవర్, జూలై 19:** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేటలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతానికి చెందిన తూమటి వెంకట్రావు (36), ప్రణీత్ ప్రణవ్ కన్‌స్ట్రకన్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.. వెంకట్రావుకు సుమారు పదేళ్ల క్రితం వివాహం కాగా, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిసింది. గత రెండేళ్లుగా భార్యతో కుటుంబ కలహాలు కొనసాగుతున్న నేపథ్యంలో అతను కుటుంబానికి దూరంగా మల్లంపేటలోని శ్రీ బాలాజీ అపార్ట్‌మెంట్‌లో ఒంటరిగా నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.. రెండు నెలల క్రితం ఒంటరిగా ఉంటున్న తన తమ్ముడిని, కుటుంబ సభ్యులతో కలిసి తన వద్దకు రావాలని వెంకట్రావు కోరినట్లు సమాచారం.. దీంతో అతని తమ్ముడు రాము కుటుంబ సభ్యులతో కలిసి మల్లంపేటలోని వెంకట్రావు నివాసంలో ఉంటున్నాడు.. వారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో వెంకట్రావు గది తలుపు తీయకపోవడంతో అతని తమ్ముడు రాముకు అనుమానం వచ్చింది. కిటికీలో నుంచి చూడగా వెంకట్రావు ఫ్యాన్‌కు ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు పోలీసులు తెలిపారు..



మృతుని గదిలో లభించిన నాటు తుపాకీ..


మూడు రౌండ్లు బుల్లెట్ లభ్యం..

- దుండిగల్ పియస్ పరిధి మల్లంపేటలో ఘటన..
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు..
- ఫ్యాన్‌కు ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య..!
- తలుపు తీయకపోవడంతో కిటికీలోంచి చూసిన తన తమ్ముడికి షాక్..!
- బ్యాగులో తుప్పుపట్టిన కంట్రీమేడ్ తుపాకీ మూడు రౌండ్లు స్వాధీనం..

## మృతుని సోదరుడు పోలీసులకు సమాచారం..

దీంతో వెంకట్రావు తమ్ముడు రాము తన భార్యకు సమాచారం అందించి, తలుపును పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా వెంకట్రావు మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు.. వెంటనే 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు..

## తుప్పుపట్టిన తుపాకీ..! మూడు రౌండ్లు స్వాధీనం..

సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, వెంకట్రావు మృతదేహాన్ని పరిశీలిస్తున్న సమయంలో.. మృతుడి గదిలోని ఓ బ్యాగులో తుప్పుపట్టినట్లుగా కనిపిస్తున్న తుపాకీతో పాటు మూడు రౌండ్లు బుల్లెట్‌లు లభించినట్లు పోలీసులు తెలిపారు.. ప్రస్తుతం ఆయుధం, రౌండ్లకు సంబంధించిన వివరాలపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. అవి ఎవరివి, వాటిని మృతుడు ఎందుకు ఉంచుకున్నాడు, వాటికి సంబంధించిన చట్టపరమైన అంశాలపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.. ప్రాథమికంగా కుటుంబ కలహాల కారణంగానే వెంకట్రావు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు..అయితే పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని, పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నట్లు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు దర్యాప్తును దుండిగల్ పోలీసులు కొనసాగిస్తున్నారు..

## కుటుంబ కలహాలేనా..? మరేదైనా కారణమా..?

ప్రాథమికంగా కుటుంబ కలహాల కారణంగానే వెంకట్రావు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నప్పటికీ..! ఆత్మహత్యకు అసలు కారణాలు, మృతుడి వ్యక్తిగత పరిస్థితులు, గదిలో లభించిన ఆయుధానికి, ఈ ఆత్మహత్యకు ఏదైనా సంబంధం ఉందా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంబించినట్లు తెలుస్తోంది.. ముఖ్యంగా మృతుని ఇంట్లో నాటు తుపాకీ లభించడంపై, పోలీసులు ఆరా తీస్తున్నట్టు సమాచారం.. సంబంధిత వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి..

# సాగునీటి సంస్థల బలోపేతానికి కార్యాచరణ

-3 పేజి తరువాయి
లీజుకు ఇచ్చి ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలి. నిజాంసాగర్‌తో పాటు ఇతర జలాశయాల పరిసరాల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలి. అన్ని ప్రతిపాదనలను చట్టపరంగా పరిశీలించిన తర్వాతే అమలుచేయాలి. 2022-23తో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్థిక సంవత్సరాల చట్టబద్ధ ఆడిట్లను వెంటనే పూర్తిచేయాలి' అని మంత్రి పేర్కొన్నారు.అధికారులు మాట్లాడుతూ.. 'గతంలో అధిక వడ్డీతో తీసుకున్న రుణాలను తక్కువ వడ్డీకి పునర్వ్యవస్థీకరిస్తే ప్రభుత్వంపై పడుతున్న ఆర్థికభారం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం సుమారు 11 శాతం వడ్డీతో ఉన్న రుణాలను తక్కువ వడ్డీకి మార్చితే ఏటా సుమారు రూ.250 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశాలు ఉన్నాయి' అని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రతి సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన రుణ వివరాలు, వడ్డీ, చెల్లింపులు, పనుల పురోగతి, పూర్తి చేయడానికి అవసరమైన నిధులు తదితర అంశాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి. శాఖకు చెందిన భూములు, ఇతర ఆస్తుల పూర్తి వివరాలను 15 రోజుల్లో సిద్ధంచేసి వనరుల సమీకరణకు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలి' అని మంత్రి అధికారులను ఆదేశించారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు నేడు శ్రీకారం

-3 పేజి తరువాయి
నియోజకవర్గాల వారీగా ఎన్ని టవర్లు, వాటిలో ఎన్ని ఫ్లాట్లు నిర్మించవచ్చనే దానిపై అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీని కార్యాచరణకు ప్రభుత్వం సోమవారం శ్రీకారం చుట్టనుంది.

**పది అంతస్తుల వరకు నిర్మాణం: మంత్రి పొంగులేటి**

క్యూర్ పరిధిలో తొలి విడతలో 26 నియోజకవర్గాల్లో.. ఒక్కో నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఆదివారం ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. "క్యూర్ పరిధిలోని ఎల్‌ఐజీ ప్రజల ఇళ్ల కోసం రూ.కోట్ల విలువైన ఎకరా నుంచి ఐదు ఎకరాల వరకు స్థలాలు గుర్తించాం. పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లోని స్థలాల్లోనే ఇళ్లను నిర్మించి ఇవ్వనున్నాం. పది అంతస్తుల వరకు నిర్మాణం చేపడతాం. ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తున్నాం. ప్రజలు వారి నియోజకవర్గం పరిధిలో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి వరకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలపై దృష్టిసారించింది. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నాం" అని పొంగులేటి పేర్కొన్నారు.

# అవినీతిని..నిర్మూలిస్తే ఉచితాలు సాధ్యమే:




-3 పేజి తరువాయి
ఎల్‌నినో ప్రభావముంటుందని ఆర్నెల్ల కిందటే తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు. రాష్ట్రంలో 57 రిజర్వాయర్లలో 418 టీఎంసీల నీరు నిల్వ చేసే అవకాశమున్నా పట్టించుకోలేదు. ప్రస్తుతం కేవలం 93 టీఎంసీలు మాత్రమే ఉండడంతో సాగు, తాగునీటికి కష్టాలు తప్పేలా లేవు. సాగునీరు, ఉద్యోగాల కల్పన విషయంలో భారాస, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు ఎదురుదాడి చేసుకుంటున్నారు.. తప్పితే రెండు పార్టీలకు చిత్తశుద్ధి లేదు" అని పేర్కొన్నారు.

# ఎల్ నినో ఎఫెక్ట్: ఆగస్టు నుంచి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ

**ఎల్ నినో ప్రభావంతో కేంద్రం ముందు జాగ్రత్తలు**

**ఈకేవైసీ పూర్తి చేసిన వారికే సన్నబియ్యం అందజేత**

**ఈనెల 31వ తేదీలోగా చేయించుకునేందుకు గడువు**



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా మరోసారి ప్రజా పంపిణీ వ్యవస్థ లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. వచ్చే నెల ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబరు నెలలకు సంబంధించిన సన్నబియ్యం ఒకేసారి అందించనున్నారు. ఈ మేరకు కేంద్రం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయటంతో ఆగస్టు 1 నుంచి మూడు నెలల బియ్యం పంపిణీకి పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు వేగం చేస్తోంది. సాధారణంగా ప్రతి నెల మొదటి 15 రోజులు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్ ఒకేసారి ఇవ్వనుండటంతో ఆగస్టులో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యం అందించాల్సి ఉంది. ప్రతి రేషన్ కార్డుదారు మూడు సార్లు వేలి ముద్రలు వేయాల్సి ఉంటుంది. ఎంఎల్?ఎస్?పాయింట్ల నుంచి రేషన్?దుకాణాలకు రెండు, మూడుసార్లు సరిపడ రవాణా చేయనున్నారు. చిన్న దుకాణాలకు ఒకేసారి, పెద్ద దుకాణాలకు రెండు సార్లు రవాణా జరుగుతుంది. గత ఏప్రిల్, మే, జూన్?నెలలకు సంబంధించిన రేషన్?కూడా ఒకేసారి పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 1.05 కోట్ల కార్డుల ద్వారా 3.20 కోట్ల లబ్ధిదారులకు 2.15 లక్షల మెట్రిక్?టన్నులు బియ్యం పంపిణీ చేయనుంది. అందులో పుడ్?సెక్యూరిటీ కార్డులోని ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు కలిగిన వారికి 35 కిలోలు, కిలో చక్కెర, అన్నపూర్ణ కార్డు ఉన్న వారికి 10 కిలోల సన్నబియ్యంతో పాటు 5 కిలోల గోదుమలు పంపిణీ చేస్తారు. లబ్ధిదారులు రేషన్ పొందేందుకు ఈ-కేవైసీని తప్పనిసరి చేశారు. కేవైసీ పూర్తి చేసుకున్న వారికి మాత్రమే బియ్యం సరఫరా చేస్తారు. ఈ కేవైసీ నమోదైన వారికి మాత్రమే వచ్చే నెల నుంచి రేషన్ సరఫరా అయ్యేలా జాతీయ సమాచార వ్యవస్థ సాఫ్ట్‌వేర్ అప్?డేట్ చేస్తుంది. తెలంగాణలో కొత్తగా రేషన్? కార్డులో పేరు ఎక్కిన వారు చాలా మంది ఇంకా ఈ కేవైసీ చేయించుకోలేదు. ఈ నెల 31 వరకు ఈ కేవైసీ చేయించుకోవడానికి గడువు ఉంది.

**మూడు రేషన్ పంపిణీ డీలర్లకు సమస్యలు**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రేషన్ డీలర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. ఒకేసారి మూడు నెలలకు సరిపడా స్టాక్‌ను అందుబాటులో ఉంచుకునేందుకు రేషన్ దుకాణాల్లో సరిపడా స్థలం లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఒకేసారి వందల క్వింటాళ్ల బియ్యాన్ని తమ వద్ద ఉంచుకునేంత పరిస్థితి లేకపోవడంతో డిమాండ్‌కు తగ్గట్లు రేషన్ డీలర్లకు బియ్యం సరఫరా చేయలని పౌరసరఫరాల శాఖ అధికారులు భావిస్తున్నారు. అదే విధంగా ఈ-పాస్?యంత్రాల్లో సాంకేతిక లోపాలు, వేర్వేరుగా బయోమెట్రిక్ తీసుకోవడం పంపిణీలో జాప్యం జరగనుంది. ఒకేసారి ఎక్కువ పరిమాణంలో బియ్యం పంపిణీ చేయడంతో తూకం వేయడంలో డీలర్లకు ఇబ్బందులు ఎదురైతాయి. ప్రతి నెలా అవసరమైన దానికంటే మూడింతల ఎక్కువ బియ్యం ఒకేసారి తరలించడం, వాటిని లబ్ధిదారులకు అందించడం డీలర్లకు శ్రమతో కూడుకున్న పనిగా మారింది. దీంతో డీలర్ ఒక కార్డుదారుడికి రేషన్ ఇవ్వడానికి 20 నిమిషాల సమయం తీసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో సాఫ్ట్ వేర్ సమస్యను పరిష్కరించడంతో పాటు బ్లూ టూత్ మిషన్ విషయంలో సడలింపు ఇవ్వాలని, ఒక కుటుంబానికి చెందిన బియ్యం ఒకేసారి పంపిణీ చేసే విధంగా వెసులుబాటు కల్పించాలని డీలర్లు కోరుతున్నారు. ఈ-పాస్, ఎలక్ట్రానిక్ కాంటాక్టు బ్లూటూత్ లింక్ తొలగిస్తే పంపిణీ సులభమవుతుందని సూచిస్తున్నారు.

**ఈ-కేవైసీకి సొంతూరు వెళ్లాల్సిన పనిలేదు**

రేషన్‌కార్డు లబ్ధిదారులు ప్రస్తుతం ఈ-కేవైసీ అప్‌డేట్ కోసం తమ పరిధిలోని రేషన్ షాప్ నుంచే కాకుండా దేశంలో ఎక్కడైనా ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోవచ్చని పౌరసరఫరాల అధికారులు చెబుతున్నారు. దీంతో ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలస వెళ్లిన వారు ఈ-కేవైసీ చేసుకునేందుకు హడావుడిగా సొంతూర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. కేంద్ర గత రెండేళ్ల నుంచి ఈకేవైసీ చేయించుకోవాలని ప్రచారం చేసిన 40 శాతం మంది ఇప్పటివరకు చేయించుకోలేదు. గ్రామస్థాయిలో ఈ-కేవైసీ ప్రక్రియపై పూర్తిస్థాయిలో ప్రచారం కల్పించి, వలస వెళ్లిన వారికి మొబైల్? ఫోన్? ద్వారా ఈ-కేవైసీపై సమాచారం అందిస్తే వందశాతం పూర్తి అవుతుంది.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేదే నిజమైన జర్నలిజం: మీడియా అకాడమీ శిక్షణా శిబిరంలో వక్తలు



**హైదరాబాద్ పెన్ పవర్:** జర్నలిస్టులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే నిష్పక్షపాత, బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని ఆచరించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణా శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని, మారుతున్న సాంకేతిక పరిణామాలు, డిజిటల్ మీడియా విస్తరణ, సామాజిక మాధ్యమాల ప్రభావం నేపథ్యంలో జర్నలిస్టులు నిరంతరం తమ వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. రాజకీయ, అధికార ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవ నిర్ధారణ, నైతిక విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా, యూట్యూబ్ వేదికల్లో పనిచేసే జర్నలిస్టుల్లోనూ విశేష ప్రతిభ ఉందని, నిజాయితీతో పనిచేసే వారికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు.

అనంతరం అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తూ జర్నలిజం వృత్తికి నిరంతర అధ్యయనం అవసరమని, ఎంతటి అనుభవం ఉన్నప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త పరిజ్ఞానం, సాంకేతికత, చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మీడియా అకాడమీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని అందించాలని పిలుపునిచ్చారు. శిక్షణా శిబిరంలో సీనియర్ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, మార్కండేయ, సుధాకర్ రెడ్డి, గోవింద్ రెడ్డి డిజిటల్ జర్నలిజం, సమాచార హక్కు చట్టం, మీడియా నైతిక విలువలు, సమకాలీన జర్నలిజం అంశాలపై అవగాహన కల్పించారు. ఇతర నిపుణులు జర్నలిజంలో వృత్తి నైతిక విలువలు, వార్తా రచనలో ప్రమాణాలు, డిజిటల్ యుగంలో జర్నలిస్టులు అనుసరించాల్సిన బాధ్యతలు, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, వెట్టిచాకిరి నిర్మూలన, బాధితుల పునరావాసంలో మీడియా పోషించాల్సిన పాత్రపై వివరించారు. అదేవిధంగా శిబిరంలో సామాజిక సందేశంతో రూపొందిన నెరవేరిన కల ఫీచర్ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మధు, సీనియర్ జర్నలిస్టులు, నిపుణులు, వివిధ జిల్లాల నుంచి హాజరైన జర్నలిస్టులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను బహిష్కరించాలి.. కట్టిన ప్రాజెక్టుల్లో రైతులకు భూములకు భూములే ఇవ్వాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో నూతన భారీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని బహిష్కరించాలని, ఇప్పటికే కట్టిన ప్రాజెక్టుల వల్ల భూ నిర్వాసితులైన రైతులకు భూములకు భూములే ఇవ్వాలని ప్రముఖ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకుడు పాశం యాదగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఓం శ్రీ సాయి ఫైనాన్స్‌లో డబ్బులు పెట్టి నష్టపోయిన బాధితుల సమస్యల పరిష్కార సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైన వారికి భూములకు భూములే ఇవ్వాలని, చాలని డబ్బులు ఇచ్చి పాలకులు చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. దీనివల్ల ఎంతోమంది నిరాశ్రయులై, పరిహారంగా వచ్చిన డబ్బులతో భూములు కొనలేక వృథా చేసుకుని నిర్వాసిత కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్వలాభం కోసం నాసిరకంగా ప్రాజెక్టుల నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లు మాత్రం కోటీశ్వరులు అవుతున్నారని, కట్టిన కొద్దిరోజులకే నాసిరకమైన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని విమర్శించారు. కావున భారీ ప్రాజెక్టుల నిర్మాణం నిరుపయోగమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన నిర్మాణాల్లో లోపాలు ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల అమలులో ప్రజల భద్రత, నిర్వాసితుల పునరావాసం, రైతుల జీవనోపాధి అంశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, కాంట్రాక్టర్ల ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. భారీ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, వాటి సామాజిక--ఆర్థిక ప్రభావాలపై ప్రభుత్వం నిపుణులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు దీర్ఘకాలికంగా మేలు చేసే విధానాలను అవలంబించాలని సూచించారు.

**త్వరలోనే ఫైనాన్స్ బాధితుల చేతికి డబ్బులు**

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ఓం శ్రీ సాయి ఫైనాన్స్‌లో పాలమూరు--రంగారెడ్డి భూ నిర్వాసితులు డబ్బులు పెట్టి నష్టపోయిన బాధితులకు త్వరలోనే ప్రభుత్వ పరంగా డబ్బులు అందనున్నట్లు పాశం యాదగిరి తెలిపారు. ఫైనాన్స్ యాజమాన్యం నుంచి అటాచ్ చేసిన ఆస్తులను విక్రయించి వచ్చిన డబ్బును బాధితులకు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎంపీ మల్లు రవి సహకారంతో సానుకూలంగా స్పందించారని చెప్పారు. బాధితుల నుంచి పూర్తి వివరాలు సేకరించి, చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలపై న్యాయపరమైన కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అలాగే సాయి ఫైనాన్స్ నిర్వాహకులపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు చట్టపరంగా వేగంగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడేరు పర్వతాలు, శ్రీశైలం, పాషా, మల్లేష్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయకుండా భూములు తీసుకోవడం సరికాదు



**హైదరాబాద్ పెన్ పవర్:** బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ పేరుతో బహదూర్ గూడ రైతులకు తగిన న్యాయం చేయకుండా వారి భూములను స్వాధీనం చేసుకోవడం సరికాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం వారు శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వందలాది మంది రైతుల జీవనాధారమైన 650 ఎకరాల భూమిని బలవంతంగా తీసుకోవడం ఎంతో దుర్మార్గమని విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అదే భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని చూడడం సరికాదని ఆరోపించారు. రైతులకు జీవనాధారమైన భూములు లాక్కోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన ప్రతి ఎన్నికల సమయంలోనూ రైతులకు కలబొల్లి హామీలు ఇచ్చి మోసం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమైన బీజేపీ నేతలు వారి అభిప్రాయాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు తగిన న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వం వెనక్కి తగ్గేంత వరకు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని తెలిపారు. గ్రామస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ వివాదం.. ఫెడరేషన్, చిరంజీవి చొరవతో పరిష్కారం





**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర దుమారం రేపిన డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ వివాదంపై ఫిలిం ఫెడరేషన్ అత్యవసరంగా సమావేశమైంది. అసోసియేషన్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలు, ఆరోపణల నేపథ్యంలో ఫెడరేషన్ ప్రతినిధులు భేటీ అయి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్‌లో ఎలాంటి గొడవలు లేవని ఆయన స్పష్టం చేశారు. “ప్రస్తుతానికి సుమలత ఆధ్వర్యంలోనే కార్యవర్గం కొనసాగుతుంది. అసోసియేషన్‌లో ఎవరిపైనైనా ఆరోపణలు ఉంటే ఖచ్చితంగా కమిటీ పరిశీలించి చర్యలు తీసుకుంటుంది. ఈ నెల 26వ తేదీన అసోసియేషన్ సభ్యులమంతా ఒకచోట కూర్చుని మిగిలిన అన్ని విషయాలపై సుదీర్ఘంగా మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకుంటాం” అని వల్లభనేని అనిల్ పేర్కొన్నారు.

**నా వివరణతో ఫెడరేషన్ సంతృప్తి చెందింది: జానీ మాస్టర్**


మరోవైపు ఈ వివాదంపై ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ స్పందించారు. అసోసియేషన్ వివాదానికి సంబంధించి ఫిలిం ఫెడరేషన్‌కు తాను పూర్తిస్థాయి వివరణ ఇచ్చానని, తన వివరణపై ఫెడరేషన్ పెద్దలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. యూనియన్‌లో ఎలాంటి విభేదాలు ఉన్నా వాటిని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటామని చెప్పారు.

**రంగంలోకి మెగాస్టార్ చిరంజీవి.. సమస్య పరిష్కారం!**

ఇండస్ట్రీలో ఏ పెద్ద సమస్య వచ్చినా మెగాస్టార్ చిరంజీవి ఎల్లప్పుడూ ముందుంటారని జానీ మాస్టర్ తెలిపారు. ఈ డ్యాన్స్ యూనియన్ వివాదంపై చిరంజీవి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. “ఇండస్ట్రీలో తలెత్తిన ఈ సమస్యపై చిరంజీవి గారు నాతో, అలాగే శేఖర్ మాస్టర్‌తో వ్యక్తిగతంగా మాట్లాడారు. యూనియన్‌లో ఉన్న అంతర్గత సమస్యలను ఆయనే స్వయంగా చొరవ తీసుకుని పరిష్కరించారు” అని జానీ మాస్టర్ స్పష్టం చేశారు. మెగాస్టార్ రంగంలోకి దిగడంతో డ్యాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ వివాదం సజావుగా ముగిసిందని ఇండస్ట్రీ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి.

# సీఎం హామీలు వెంటనే అమలు చేయాలి : డా. చీమ శ్రీనివాస్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ఉద్యమకారులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉద్యమకారుల గుర్తింపులో కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే



స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సుదర్శన్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పీట్ల సాయిలుకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి, సత్తి రెడ్డి, తలారి అశోక్ ముదిరాజ్, జక్కుల కుమార్, రాంచందర్, యాదయ్య, బాలరాజు, బిక్షపతి, చందర్, కురకుల మహేష్, తలారి ప్రభాకర్, ఎండీ రఫీక్, జి. అశోక్, సాయిబాబు, టీ. లక్ష్మణ్, రెడ్డి నాయక్, లింగం గౌడ్, మీట్యా నాయక్, భాస్కర్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అది యువ సంగ్రామ సదస్సు కాదు.. యువతను రెచ్చగొట్టే సదస్సు: ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ నిర్వహించింది యువ సంగ్రామ సదస్సు కాదని, యువతను రెచ్చగొట్టే సదస్సు అని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ సభలో రెచ్చగొట్టేలా ఉన్మాదంగా వికృత వ్యాఖ్యలు చేశారని, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎండ్రిన్ తాగి చావాలని, ఎమ్మెల్యేలను కొట్టి చంపాలని మాట్లాడారు, పింక్ సోషల్ మీడియా ఫెయిడ్ ఆర్టిస్టులు వికృతంగా మాట్లాడుతుంటే కేటీఆర్ వాళ్లను వారించకుండా చూస్తు కూర్చున్నాడని ఆది శ్రీనివాస్ ఆక్షేపించారు. కేటీఆర్ మనస్థత్వం ఏమిటో దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చుని, మళ్లీ అధికారంలోకి రావాలన్న ఆలోచనతో విష సంస్కృతిని, విష బీజాలను నాటే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

నిరుద్యోగులను అడ్డం పెట్టుకున్ని రాజకీయాలు చేస్తున్నారని, తమ ప్రభుత్వం 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది..పేపర్ లీక్ లు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి నియామకపత్రాలు అందజేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. అంగన్ వాడీ, పోలీస్ శాఖతో పాటు అనేక ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇచ్చామని, భవిష్యత్తులో మరిన్ని ఇస్తామన్నారు. రాజకీయ ఉనికి కాపాడుకోవడం కోసమే కేటీఆర్ డ్రామాలు అని, పేపర్లు లీక్ చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది.. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. గులాబీ ఫెయిడ్ ఆరిస్టులతో సభను నింపారని, సోషల్ మీడియాలో వికృత మాటలను ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆరోపణలు గుప్పించారు.

# చివ్వెంల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ




**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యాపేట జిల్లా చివ్వెంల పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ (ఐపీఎస్) ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. గ్రామాల రికార్డులు, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించిన ఎస్పీ, ప్రజలకు మరింత పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోగొట్టుకున్న నగదు రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, వారి ఫిర్యాదులపై వెంటనే స్పందించి అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. జాతీయ రహదారి-65 చివ్వెంల మండలం మీదుగా వెళ్తున్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు. మండలంలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత నేరస్థులు, నిందితులను చట్టప్రకారం బైండోవర్ చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ఐ మహేష్ తో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోళ్ల ఫారంలో కెమికల్ ల్యాబ్.. కల్తీ కల్లు మాఫియా గుట్టురట్టు చేసిన ఈగల్ ఫోర్స్!




**హైదరాబాద్ పెన్ పవర్:** కల్లు కల్తీ కోసం కోళ్ల ఫారం ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ ఆల్ప్రాజోలం మత్తుమందు తయారీ కేంద్రంపై తెలంగాణ పోలీసుల ప్రత్యేక విభాగం 'ఈగల్ ఫోర్స్' మెరుపు దాడి చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నసాగర్ వద్ద ఆదివారం జరిగిన ఈ దాడిలో రూ. 20.30 లక్షల విలువైన 1.150 కిలోల ఆల్ప్రాజోలంతో పాటు తయారీకి ఉపయోగించే రసాయనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన సూత్రధారితో సహా మొత్తం నలుగురిని అరెస్ట్ చేశారు. ఈగల్ ఫోర్స్ అధికారుల సమాచారం మేరకు.. అన్నసాగర్ గ్రామ శివారులోని లక్ష్మీనరసింహ పౌల్ట్రీ ఫారంలో మత్తుమందు తయారీ సాగుతోందన్న పక్కా సమాచారంతో ఈగల్ ఫోర్స్ దాడులు నిర్వహించింది. పౌల్ట్రీ ఫారంలో లోపల రహస్యంగా ల్యాబ్ ఏర్పాటు చేసి అల్ప్రాజోలమ్‌ను తయారు చేస్తూ.. స్థానిక కల్లు డీలర్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమ సిండికేట్‌కు మహబూబ్‌నగర్ మూసాపేటకు చెందిన మలేల జయప్రకాష్ గౌడ్ (39) ప్రధాన సూత్రధారి. పాత నేరస్థుడైన ఇతడు, గతంలో బోయిన్‌పల్లిలో ఇదే తరహా ల్యాబ్ నడుపుతూ పట్టుబడ్డాడు. ఈ ఏడాది మార్చిలో జైలు నుంచి విడుదలై, కోర్టు నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ తన ముఠాను క్రియాశీలం చేశాడు. గత కేసులో పరారీలో ఉన్న వికారాబాద్ జిల్లాకు చెందిన చెదురుపల్లి కృష్ణయ్య గౌడ్ (50)తో కలిసి ఈ కొత్త ల్యాబ్‌ను ఏర్పాటు చేశాడు. ఈగల్ ఫోర్స్ జరిపిన తాజా దాడుల్లో జయప్రకాష్, కృష్ణయ్యలతో పాటు తయారీకి సహకరించిన గడ్డగిడి బాల ఆంజనేయులు (51), ల్యాబ్‌కు ఆశ్రయం కల్పించిన పౌల్ట్రీ ఫారం యజమాని బోయ నరసింహులు (58)లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అధికారులు.. ముడి రసాయనాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? కల్లు కల్తీ కోసం దీనిని కొనుగోలు చేస్తున్న స్థానిక డీలర్లు ఎవరు? తదితర కోణాల్లో లోతైన దర్యాప్తు జరుపుతున్నారు. సిండికేట్‌తో సంబంధమున్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# ఆషాఢంలో ఎల్లమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం కనగల్ మండలంలోని ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మొక్కులు తీర్చుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి అర్చకత్వంలో అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ నెలకొనగా, మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# 5,119 మంది మృతి.. వేలాది మంది నిరాశ్రయులు.. మృత్యుకుహరంగా మారిన వెనిజులా



**హైదరాబాద్ పెన్ పవర్:** వెనిజులాను వణికించిన జంట భూకంపాల విధ్వంసం ఇంకా కొనసాగుతూనే ఉంది. గత నెలలో సంభవించిన భారీ భూకంపాల కారణంగా ఆ దేశం ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకప్పుడు జనసంచారంతో కళకళలాడిన నగరాలు ఇప్పుడు శిథిలాల గుట్టలుగా.. శ్మశానాలను తలపించేలా మారిపోయాయి. శిథిలాల తొలగింపు పనులు కొనసాగుతున్న కొద్దీ కొత్తగా మృతదేహాలు బయటపడుతుండటంతో మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

**ఐదు వేలు దాటిన మరణాల సంఖ్య**

తాజాగా వెనిజులా జాతీయ అసెంబ్లీ అధినేత జోర్గ్ రోడ్రిగ్జ్ వెల్లడించిన అధికారిక వివరాల ప్రకారం.. ఈ భూకంప విపత్తులో ఇప్పటివరకు 5,119 మంది ప్రాణాలు కోల్పోయారు. గత 24 గంటల్లోనే శిథిలాల కింద నుంచి మరో 50 మృతదేహాలు వెలికితీయడంతో మృతుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. ఈ విషాద ఘటనలో 16,740 మంది గాయపడగా.. వేలాది మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అయితే సహాయక చర్యలు కూడా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. విపత్తు సంభవించినప్పటి నుంచి ఇప్పటివరకు శిథిలాల కింద చిక్కుకున్న 6,462 మందిని సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ రోజులు గడుస్తుండటంతో శిథిలాల కింద ఇంకా ఎవరైనా సజీవంగా ఉండే అవకాశాలు చాలా స్వల్పంగా ఉన్నాయని రెస్క్యూ బృందాలు చెబుతున్నాయి.

**కేవలం 39 సెకన్లలో మహా విధ్వంసం**

గత జూన్ 24న ఉత్తర-మధ్య వెనిజులాలో కేవలం 39 సెకన్ల వ్యవధిలో 7.2, 7.5 తీవ్రతతో రెండు శక్తివంతమైన భూకంపాలు సంభవించాయి. ఈ ప్రకంపనలతో ఎత్తైన భవనాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లు ఒక్కసారిగా కుప్పకూలిపోయాయి. ముఖ్యంగా లా గుఐరా, గ్రేటర్ కారకాస్ సహా దాదాపు ఏడు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. విద్యుత్ సరఫరా, తాగునీటి వ్యవస్థలు పూర్తిగా దెబ్బతినడంతో అనేక ప్రాంతాలు ఇప్పటికీ సాధారణ పరిస్థితులకు చేరుకోలేకపోతున్నాయి.

**పునరావాస చర్యలపైనే ప్రభుత్వం దృష్టి**

ప్రస్తుతం అంతర్జాతీయ సహాయక బృందాలు తమ రెస్క్యూ ఆపరేషన్లను క్రమంగా ముగిస్తున్నాయి. ఇక ప్రభుత్వం ప్రాణాల రక్షణ కంటే బాధితుల పునరావాసంపై దృష్టి సారించింది. ఇళ్లు కోల్పోయిన వేలాది కుటుంబాలు ప్రస్తుతం పాఠశాలలు, చర్చిలు, క్రీడా మైదానాలు, తాత్కాలిక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నాయి. వారికి ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, తాత్కాలిక నివాసం కల్పించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

**ఆందోళన కలిగిస్తున్న గల్లంతైన వారి సంఖ్య**

ఇదిలా ఉండగా గల్లంతైన వారి సంఖ్యపై ప్రభుత్వం ఇంకా అధికారికంగా ఎలాంటి వివరాలు ప్రకటించలేదు. అయితే ప్రతిపక్ష వర్గాల అంచనా ప్రకారం దాదాపు 30 వేల మంది వరకు ఇంకా ఆచూకీ లేకుండా పోయినట్లు తెలుస్తోంది.

ఈ అంచనా నిజమైతే మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అంతర్జాతీయ పరిశీలకులు భావిస్తున్నారు. సహజ విపత్తు సృష్టించిన ఈ మహా విధ్వంసం వెనిజులా చరిత్రలోనే అత్యంత ఘోరమైన విషాద ఘటనల్లో ఒకటిగా నిలిచిపోనుంది. బాధితులను ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం మరింతగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రేవంత్ సారు..ఇచ్చి పడేస్తున్నారు !



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదునైన మాటలతో ప్రత్యర్ధులను ఇరకాటంలో పెట్టగలిగే దిట్ట. ఆయన పేల్చే పంచులు ఘాటుగానూ గట్టిగానూ ఉంటాయి. ఆయన సెటైర్లు ఎలా గుచ్చుకోవాలో ఎవరికి గుచ్చుకోవాలో ఎక్కడా గురి తప్పకుండా వెళ్ళి లక్ష్యాన్ని చేదిస్తాయి. రేవంత్ రెడ్డికి ఉన్న అద్భుతమైన వరం బోరు కొట్టించకుండా ప్రసంగాలు చేయడం. ఆయన మంచి వక్త. ఎంతసేపు మాట్లాడినా విన్న వారు ఇంకా వినాలనుకుంటారు ఇక ప్రత్యర్థుల మీద రేవంత్ రెడ్డి మాటల దూకుడు విమర్శలతో ఆడే చెడుగురు వేరే లెవెల్ అని చెప్పాల్సిందే.

**ధీటుగా సరిసాటిగా :**

ఇక రేవంత్ రెడ్డికి తెలంగాణా రాజకీయ మైదానంలో ధీటుగా సరిసాటిగా ప్రసంగాలు చేసే ప్రత్యర్ధి నేతలు పెద్దగా ఎవరూ లేకపోవడం గొప్పగా అనుకూలించే అంశం. ఆయన తెలంగాణా యాసలో ఆ మాండలీకాలతో సామెతలను జోడిస్తూ సందర్భానుసారం పాత విషయాలను జత చేస్తూ బీఆర్ఎస్ నేతల మీద విరుచుకుపడే తీరుతోనే అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఏ విషయం మీద అయినా బీఆర్ఎస్ నుంచి వచ్చే విమర్శలకు అంతే ధీటుగా బదులీయడమే కాదు అమ్మ పుట్టిల్లు మేనమామకు ఎరుకే కదా అన్నట్లుగా ఆలవోకగా ఆయన చేస్తున్న విమర్శలు ఇస్తున్న కౌంటర్లు అయితే జనంలోకి బలంగానే వెళుతున్నాయి.

**వీగిపోతున్న విమర్శలు :**

రేవంత్ రెడ్డి మీద ప్రత్యర్థులు ఎన్నో విమర్శలు చేస్తారు. సబ్జెక్ట్ తో కూడా రెడీగా ఉంటారు. అన్నీ చాలా జాగ్రత్తగా ఒకటికి పది సార్లు గట్టిగా బట్టీ పట్టి మరీ ప్రయోగిస్తూంటారు. అయితే ఎంతటి సుదీర్ఘమైన విమర్శలు తన మీద చేసినా లేదా ఆ విమర్శలలో ఎంతటి తీవ్రత ఉన్నా కూడా రేవంత్ రెడ్డి అయితే ఏ మాత్రం తగ్గేది లేదు అన్నట్లుగానే ఉంటారు. దేనికైనా రెడీ అన్నట్లుగా ఆయన జవాబులు అదిరిపోయే లెవెల్ లో ఉంటాయి. తాజాగా నిరుద్యోగుల ఇష్యూ మీద బీఆర్ఎస్ ఆందోళన చేసింది. తెలంగాణాలో యువతకు ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ గట్టిగానే విమర్శలు సంధించారు. దానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన కౌంటర్ అయితే బీఆర్ఎస్ కి స్ట్రాంగ్ డోస్ గానే ఉందని అంటున్నారు.

**ఉద్యోగాలు అంటే మీకేగా అంటూ :**

గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు ఎవరికో రేవంత్ రెడ్డి గటగటా చెప్పేశారు. కేటీఆర్ కి హరీష్ రావుకి కవితకు వినోద్ కుమార్ కి, బంధువులకే కదా ఉద్యోగాలు ఇచ్చారు అంటూ ఎకసెక్కం చేశారు. ఎన్నికల్లో ఓడినా కూడా వేరే పదవులలో తీసుకుని వచ్చి నియామక పత్రాలు అర్జంటుగా ఇచ్చిన ఘనత కేసీఆర్ దే కదా అని కూడా కౌంటర్లేశారు. నాలుగు కోట్ల జనాలు పదేళ్ళ పాటు కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చింది కానీ కేసీఆర్ కుటుంబం తెలంగాణా సమాజానికి ఏమిచ్చింది అంటూ రేవంత్ రెడ్డి సూటి ప్రశ్ననే సంధించారు.

**ఆయనతో కష్టమేనా :**

ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండగా బీఆర్ఎస్ కి ధీటుగా ఎదుర్కోవడం కష్టమేనా అన్న చర్చ ముందుకు వస్తోంది. మాట్లాడితే చాలు ఆయన ఫ్లాష్ బ్యాక్ ని సైతం తెచ్చి మరీ జనాల ముందు అంతా పెడుతున్నారు. పైగా ఎలా చెప్పాలో అలా చెబుతున్నారు. ఆయన ప్రసంగాలు అంటేనే అట్రాక్టివ్ గా ఉంటాయి. దాంతో రేవంత్ ఏమి చెప్పినా ఏ విమర్శ చేసినా జనంలోకి బలంగా వెళ్ళిపోతోంది. దానికి తోడు కేసీఆర్ కుటుంబానికి మరోసారి అధికారం దక్కనిచ్చే సమస్యే లేదు అంటూ రేవంత్ రెడ్డి చేస్తున్న భీషణ ప్రతిజ్ఞలు కూడా గులాబీ పార్టీని ఆలోచనలో పడేస్తున్నాయి. మాటకారి వ్యూహకర్త అయిన రేవంత్ రెడ్డి తో పెట్టుకోవడం అంటే ఒకటి అని నాలుగు అందుకోవడమే అన్నట్లుగా ఉంది అని అంటున్నారు.

# పేద లుక్ బెటర్.. బెంగళూరు టెక్కీ వైరల్ పోస్ట్.. ఆ 'టాక్స్' ఏంటో తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆధునిక సమాజంలో ఒకప్పుడు సంపద అనేది దాచుకునే వస్తువు.. కానీ నేటి డిజిటల్ యుగంలో అది ఒక 'ప్రదర్శన' వస్తువుగా మారిపోయింది. చేతిలో ఐఫోన్, వేల రూపాయల బ్రాండెడ్ బట్టలు, ఖరీదైన కార్లు ఉంటేనే సమాజంలో ఒక హోదా దక్కుతుందనే భ్రమలో మెజారిటీ ప్రజలు బతుకుతున్నారు. అయితే ఇలా 'ధనవంతుడిలా కనిపించడం' వల్ల సమాజం మన నుంచి ఎంత దోచుకుంటుందో తెలుసా? సరిగ్గా ఇదే పాయింట్‌ను టచ్ చేస్తూ బెంగళూరుకు చెందిన మీనాంక్ మిన్ను అనే ప్రొఫెషనల్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ లింక్డ్ఇన్‌లో పెట్టిన పోస్టు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. డబ్బు ఉన్నప్పటికీ తాను ఉద్దేశపూర్వకంగానే "పేదవాడిలా" కనిపించేందుకు ప్రయత్నిస్తానని ఆయన చెప్పిన మాటలు నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీశాయి.



**'లుక్స్ రిచ్ ట్యాక్స్' .. అసలేంటి కథ?**

ఖరీదైన వస్తువులు వాడటం, విలాసవంతంగా కనిపించడం వల్ల మనకు తెలియకుండానే ఒక అదనపు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుందని మీనాంక్ అభిప్రాయపడ్డారు. దీనిని ఆయన 'లుక్స్ రిచ్ ట్యాక్స్' అని పిలిచారు. సమాజంలో మనం ధనవంతుల్లా కనిపిస్తే ప్రజలు, వ్యాపారులు, సేవలు అందించే వారు మన దగ్గర అదనపు ధరలు వసూలు చేస్తారని ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. "మీరు ధనవంతులా కనిపిస్తే మార్కెట్లో బంగాళాదుంపల ధర కూడా ఒక్కసారిగా పెరిగిపోతుంది. రూ.20 కిలో ఉండాల్సినది రూ.28 అవుతుంది. ఒకవేళ ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే.. సామాన్యుడికి రూ.500 ఫైన్ వేసే చోట.. కార్లో ఉన్నవాడికి రూ.1,500 చెల్లించాల్సి వస్తుంది. చేతిలో ఐఫోన్ కనిపిస్తే.. రూ.200 విలువైన మొబైల్ కవర్‌కు రూ.700 చెబుతారు. వీటన్నింటికీ మించి, మన దగ్గర డబ్బు ఉందని తెలిస్తే తిరిగి ఇవ్వని అప్పులు అడిగేవాళ్లు కూడా ఎక్కువ అవుతారు" అని ఆయన వివరించారు.

**ఐఫోన్ వదిలేశారు.. కానీ చౌకైనవి కొనలేదు**

తాను ఒకప్పుడు ఐఫోన్, మ్యాక్‌బుక్ ఉపయోగించేవాడినని, అయితే వాటిని అమ్మేసి ప్రస్తుతం వివో స్మార్ట్‌ఫోన్, ఆసుస్ ల్యాప్‌టాప్ వాడుతున్నానని తెలిపారు. అలాగే ఇప్పటికీ 10 ఏళ్ల పాత హ్యాచ్‌బ్యాక్ కారునే నడుపుతున్నానని చెప్పారు. అయితే ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే.. ప్రస్తుతం తాను వాడుతున్న వివో ఫోన్ పాత ఐఫోన్ కంటే ఖరీదైనదే.. ఆసుస్ ల్యాప్‌టాప్ కూడా మ్యాక్‌బుక్ కంటే ఎక్కువ ధర కలిగినదేనని వెల్లడించారు.

దీనిబట్టి ఆయన ఉద్దేశం చౌకైన వస్తువులు కొనడం లేదా కంజూసితనం ప్రదర్శించడం కాదు. కేవలం బ్రాండ్ ఇమేజ్‌ను చూసి సమాజం వేసే అదనపు బాదుడు నుంచి తప్పించుకోవడమే. సాదాసీదాగా కనిపిస్తే అనవసరపు ఖర్చులు ఆటోమేటిక్‌గా తగ్గిపోతాయనేది ఆయన లాజిక్.

**భారతదేశంలో నిజమైన సంపన్నుల మైండ్‌సెట్ ఇదేనా?**

భారతదేశంలో నిజంగా ధనవంతులైన వారు తమ సంపదను ఎప్పుడూ ప్రదర్శించరని మీనాంక్ చెప్పుకొచ్చారు. వారు స్టార్‌బక్స్‌ల వంటి ఖరీదైన కాఫీ షాపుల్లో కాకుండా పాతకాలపు సాధారణ కేఫ్‌లలో కూర్చొని కోట్ల రూపాయల వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకుంటారని వ్యాఖ్యానించారు. "తక్కువగా ప్రదర్శించండి... ప్రశాంతంగా జీవించండి... అనవసర దృష్టిని ఆకర్షించొద్దు" అంటూ ఆయన నెటిజన్లకు ఒక బలమైన సందేశాన్ని ఇచ్చారు.


**నెటిజన్ల భిన్నాభిప్రాయాలు.. ఎవరి వాదన వారిదే!**

ఈ వైరల్ పోస్టుపై సోషల్ మీడియా రెండుగా చీలిపోయింది. ఒక వర్గం నెటిజన్లు మీనాంక్ ఆలోచనను పూర్తిగా సమర్థించారు. "ధనవంతుడిలా కనిపించడం కంటే నిజంగా బ్యాంక్ బ్యాలెన్స్ కలిగి ఉండడం ముఖ్యం" "సింప్లిసిటీనే అసలైన ఆయుధం"

అంటూ కామెంట్స్ చేశారు. అయితే మరో వర్గం మాత్రం ఈ లాజిక్‌ను కొట్టిపారేసింది. "మనం సంపాదించేదే మంచి జీవితాన్ని అనుభవించడానికి. ఇతరులు ఏమనుకుంటారో అని భయపడి మనకు నచ్చిన బ్రాండ్లను వదులుకోవాలా?" అని ప్రశ్నించారు. పని అవసరాలకు, క్వాలిటీకి ప్రాధాన్యత ఇవ్వాలే తప్ప ఇలాంటి మైండ్ గేమ్స్ అవసరం లేదని కొందరు వాదించారు.

చివరగా బ్రాండ్స్ , లుక్స్ ఆధారంగా సమాజం మనల్ని జడ్జ్ చేయడం అనేది పచ్చి నిజం. మరి ఈ "లుక్స్ రిచ్ ట్యాక్స్" నుంచి తప్పించుకోవడానికి మీనాంక్ మిన్ను అనుసరించిన వ్యూహం ఇప్పుడు నెట్టింట చర్చ సాగుతోంది.

# డబ్బుతో పాటు స్వేచ్ఛ.. సాఫ్ట్‌వేర్ గూడు దాటి.. రెక్కలు విప్పిన ఒక యువకుడి స్ఫూర్తిదాయక ప్రయాణం



**హైదరాబాద్ పెన్ పవర్:** రెక్కలు తెంచుకుని ఆకాశంలో ఎగరాలనే పక్షిని తెచ్చి.. బంగారు పంజరంలో పెడితే దానికి సంతోషం ఉంటుందా? ఐటీ ఉద్యోగం కూడా నేటి యువతకు అలాంటి ఒక ఆధునిక పంజరమే అయిపోతోంది. సమాజం దృష్టిలో ఐటీ అంటే పెద్ద జీతం, ఏసీ రూము, చేతిలో లాప్‌టాప్, కార్పొరేట్ హోదా. కానీ ఆ ఏసీ గదుల వెనుక దాగున్న ఒత్తిడి, నిద్రలేని రాత్రులు, మేనేజర్ల డెడ్‌లైన్ల వేధింపులు కేవలం ఆ సీట్లలో కూర్చునే వారికే తెలుసు. సరిగ్గా ఇలాంటి ఐటీ బానిసత్వం నుంచి బయటపడి తన జీవితానికి తానే యజమానిగా మారిన ఒక యువకుడి కథ ఇప్పుడు ప్రతి ఒక్కరి గుండెను తాకుతోంది. నెలకు రూ. 40 వేల స్థిరమైన జీతం వచ్చే ఐటీ ఉద్యోగం.. ఎంతోమంది కలలుగనే కెరీర్ అది. కానీ ఆ యువకుడికి ఆ జీతం భద్రతను ఇచ్చిందే తప్ప ప్రశాంతతను ఇవ్వలేదు. గడియారం ముల్లుతో పరిగెత్తే జీవితం, కంప్యూటర్ స్క్రీన్ ముందు కరిగిపోతున్న సమయం, వీకెండ్‌లో కూడా వదలని ఆఫీస్ మెయిల్స్.. ఇవన్నీ అతడి మానసిక స్వేచ్ఛను హరించేశాయి. నెల చివర్లో బ్యాంక్ అకౌంట్‌లో పడే డబ్బు కంటే, ప్రతిరోజూ అనుభవించే మనశ్శాంతే మిన్న అని అతడు గ్రహించాడు. అందుకే ధైర్యంగా ఆ 'కార్పొరేట్ ముసుగు'ను విసిరేసి, చేతిలోకి క్యాబ్ స్టీరింగ్‌ను తీసుకున్నాడు.

**ఒత్తిడి లేని పయనం.. రెట్టింపు ఆదాయం**

క్యాబ్ డ్రైవర్‌గా మారడం అంటే చాలామంది దృష్టిలో స్థాయి తగ్గడమే కావచ్చు. కానీ అతడి దృష్టిలో అది స్వేచ్ఛా విహారం. నేడు అతడు రోజుకు ఎన్ని గంటలు పని చేయాలి.. ఎప్పుడు విశ్రాంతి తీసుకోవాలో తనే నిర్ణయించుకుంటున్నాడు. ఆఫీస్ మేనేజర్ల గుసగుసలు లేవు.. లేఆఫ్‌ల భయాలు అసలే లేవు. అన్నిటికీ మించి, ఐటీ ఉద్యోగంలో వచ్చిన రూ. 40 వేల ఆదాయం కాస్తా ఇప్పుడు అతడి కష్టానికి ప్రతిఫలంగా రూ. 80 వేలుగా మారింది. "కారు ఇంధనం, మెయింటెనెన్స్ ఖర్చులు పోను కూడా నా చేతిలో ఐటీ ఉద్యోగం కంటే ఎక్కువే మిగులుతోంది. కానీ అన్నిటికంటే ముఖ్యమైనది.. ఈరోజు నా కుటుంబంతో గడపడానికి నా దగ్గర సమయం ఉంది. మనసులో ప్రశాంతత ఉంది" అని ఆ యువకుడు గర్వంగా చెబుతున్నాడు.

**మనసుకు నచ్చిన బాటలోనే విజయం**

ఈ కథ కేవలం ఒక ఉద్యోగం మార్పు గురించి మాత్రమే కాదు.. సమాజం గీసిన గీతలను దాటి, మనసుకు నచ్చిన దారిలో నడిచే ధైర్యం గురించి... జీవితంలో డబ్బు అవసరమే, కానీ ఆ డబ్బు కోసం మన సంతోషాన్ని, ఆరోగ్యాన్ని పణంగా పెట్టకూడదని ఈ ఉదంతం నిరూపిస్తోంది. కష్టపడి సంపాదించే ఏ వృత్తీ తక్కువ కాదు. సమాజపు హోదాల కంటే మన సంతృప్తే ముఖ్యం. కార్పొరేట్ కంపెనీలలో ఎంత కష్టపడినా గుర్తింపు రాని చోట.. ఇక్కడ మన సొంత కష్టానికి పూర్తి లాభం మనకే దక్కుతుంది.

సోషల్ మీడియాలో దీనిపై రకరకాల చర్చలు నడుస్తున్నాయి. కొంతమంది భవిష్యత్తు భద్రత గురించి మాట్లాడుతుంటే, మరికొందరు మాత్రం అతడి ధైర్యాన్ని అభినందిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ క్యాబ్ డ్రైవింగ్ సరిపోకపోవచ్చు.. కానీ ఈ కథ ఇచ్చే సందేశం ఒక్కటే "జీవితం నీది.. నిర్ణయం నీది". సమాజం కోసం కాకుండా మీ మనసుకు ప్రశాంతతను, ఆనందాన్ని ఇచ్చే రంగంలో అడుగుపెట్టినప్పుడే అసలైన విజయం సొంతమవుతుంది. ఆ యువకుడి ప్రయాణం.. ఒత్తిడితో నలిగిపోతున్న ఎంతోమంది యువతకు ఒక కొత్త ఆలోచనను, స్ఫూర్తిని రగిలిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# రాజకీయ జిల్లాలో వైసీపీ వీక్ అవుతోందా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసినా లేక అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తరువాత చూసినా రాజకీయ చైతన్యం అంతా అనకాపల్లి చుట్టూనే ఉంటూ వస్తోంది. ఎంతో మంది దిగ్గజ నేతలు అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఎంపీగా పోటీ చేశారు. అంతే కాదు జాతీయ స్థాయి నాయకుల సభలు సమావేశాలు రాజకీయ చర్చలు అన్నీ కూడా అనకాపల్లి కేంద్రంగానే సాగుతూ వచ్చాయి. మొదటి నుంచి కూడా రాజకీయ జిల్లాగా అనకాపల్లికి ఎంతో పేరు ఉంది. అలాంటి రాజకీయ ఖిల్లా అయిన అనకాపల్లిలో వైసీపీ వీక్ గా ఉంది అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.



**గట్టి నేతల కరవు :**

అనకాపల్లి అంటేనే నాయకుల కేంద్రంగా చెబుతారు. అక్కడ నుంచే నాయకులు ఎంతో మంది తయారు అయ్యారు. ఎంపీలు ఎమ్మెల్యేలు మంత్రులు అయ్యారు. అలాంటి అనకాపల్లిలో ఇపుడు వైసీపీకి గట్టి నాయకుల కొరత పట్టి పీడిస్తోంది. సీనియర్ నేతలు అయితే పెద్దగా లేకపోవడం వల్ల వ్యూహాల లేమితో సతమతం అవుతోంది అని అంటున్నారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ వైసీపీ పుట్టుక నుంచి ఉంటూ ఆ పార్టీని బలోపేతం చేశారు. అయితే ఆయన 2014 ఎన్నికల తరువాత తప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ఎమ్మెల్యేగా ఉన్నారు. దాంతో ఆ పార్టీని పటిష్టం చేసే పనిలో సీరియస్ గా పనిచేస్తున్నారు. అలాగే మరో సీనియర్ నేత మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కూడా వైసీపీ నుంచి వెళ్ళిపోయారు. ఆయన టీడీపీలో కొనసాగుతున్నారు. తన కుమారుడు రాజకీయ భవిష్యత్తు కోసం ఆయన వైసీపీ కంటే టీడీపీ బెటర్ అని ఈ వైపునకు వచ్చేశారు అని చెబుతారు.

**సైలెంట్ మోడ్ లో అంతా :**

ఇక వైసీపీలో ఉన్న నాయకులు చూస్తే వారంతా సైలెంట్ మోడ్ లో ఉంటున్నారు. 2019 నుంచి 2024 దాకా అనకాపల్లి ఎంపీగా పనిచేసిన భీశెట్టి సత్యవతి పార్టీ యాక్టివిటీస్ లో పెద్దగా కనిపించడంలేదు. ఆమెకు పార్టీలో పదవులు వైసీపీ అధినాయకత్వం ఇచ్చినా కూడా ఎందుకో చురుకుగా వ్యవహరించడంలేదు అని అంటున్నారు. అలాగే 2024 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బూడి ముత్యాలనాయుడు కూడా గతంలో మాదిరిగా ఇపుడు యాక్టివ్ గా లేరు. ఆయన మాడుగుల నియోజకవర్గానికే పరిమితం అయిపోయారు. అక్కడ కూడా ఆయన జోరు నెమ్మదించింది అని అంటున్నారు. పాయకరావు పేట నుంచి రాజ్యసభ సభ్యుడిగా గొల్ల బాబూరావు ఉన్నా ఆయన కూడా పెద్దగా దూకుడు చేయడం లేదని అంటున్నారు. దాంతో అనకాపల్లి జిల్లా కేంద్రంగా వైసీపీ రాజకీయం అంతా పూర్వ పక్షంగా సాగుతోంది అన్న విమర్శలు ఉన్నాయని చెబుతున్నారు.

**కూటమిని ఎదుర్కోవాలంటే :**

ఇక మూడు పార్టీలతో కూటమి పటిష్టంగా ఉంది. అలాంటి కూటమిని ఎదుర్కోవాలీ అంటే వైసీపీ ఎంతగానో శ్రమించాల్సి వస్తోంది. బీజేపీ నుంచి అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేష్ కి సొంతంగా అంగబలం అర్థబలం ఉన్నాయి. ఆయన రాయలసీమ నుంచి వచ్చినా అనకాపల్లిలో తనకంటూ ప్రత్యేక రాజకీయ స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అదే విధంగా జనసేన కూడా తన పలుకుబడిని విస్తరించుకుంటోంది. టీడీపీకి లెక్కలేనంత మంది నాయకులు ఉన్నారు. వారిని ఢీ కొట్టాలంటే వైసీపీకి బలం సరిపోవడం లేదని అంటున్నారు. ఈ విషయంలో వైసీపీ కాయ కల్ప చికిత్స చేయాల్సిందే అని అంటున్నారు. ఉన్న నాయకులను యాక్టివ్ మోడ్ లో ఉంచడంతో పాటు ఇతర పార్టీల నేతలను ఆకట్టుకోవడం ద్వారా రాజకీయ జిల్లాలో బలమైన స్వరాన్ని వినిపించగలదని అంటున్నారు.

# చంద్రబాబు వద్ద జాబితా రెడీ.. లోకల్ వార్ తర్వాత స్పేర్ చేయరట




**హైదరాబాద్ పెన్ పవర్:** చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. జాబితాను సిద్ధం చేశారు. టీడీపీలో ప్రక్షాళనకు చంద్రబాబు సిద్ధమయినట్లు సమాచారం. త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రక్షాళనకు చంద్రబాబు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఈ ప్రక్షాళన జరుగుతుందా? లేక ఇప్పుడే చేస్తారా? అన్నది తేలాల్సి ఉంది. అయితే ఎన్నికలకు ముందు నేతలపై చర్యలు తీసుకుంటే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడే అవకాశముందని కొంత ఆలోచనలో టీడీపీ అధినేత ఉన్నారు. అయితే ఆలస్యం చేస్తే మరింత రాజకీయంగా పార్టీకి నష్టం చేకూరుతుందన్న అనుమానం కూడా అధినేతలో ఉంది. దీనిపై సీనియర్ నేతలతో చర్చించిన తర్వాత చర్యలకు సిద్ధమవుతారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ూశ్రీంశీ =ఝుస –ా=జ్రూ : స్పీకర్ తమ్మినేని కుటుంబ సభ్యులపై కేసు నమోదు కొంతమంది నేతలపై... నియోజకవర్గాల్లోని కొంతమంది నేతలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని సర్వేలు పదే పదే వెల్లడిస్తున్నాయి. అయినా వారిలో మార్పు రాలేదు. దాని వల్ల ఎమ్మెల్యేతో పాటు పార్టీకి కూడా నియోజకవర్గంలో తీవ్ర నష్టం జరుగుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే అనేక సార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ చాలా మందిలో మార్పు రాలేదు. అసలు చంద్రబాబు మాటను పట్టించుకోవడం లేదు. ప్రతి పనికీ పర్సంటేజీలు, కమీషన్లు, వైసీపీ నేతలతో వ్యాపారాలు బహిరంగంగానే చేయడంపైన కూడా ఎప్పటికప్పుడు నివేదికలు చంద్రబాబుకు అందుతున్నాయి. కానీ వేటు వేసే సమయం కోసం చంద్రబాబు ఎదురు చూస్తున్నారు. ూశ్రీంశీ =ఝుస –ం జీుస్త్రుఅ : వచ్చే ఎన్నికలకు జగన్ యుద్ధరీతిని మార్చారా? ఆలోచించి .. ఆలస్యంగానైనా... చంద్రబాబు ఏ నిర్ణయమైనా ఆలోచించి.. ఆలస్యంగానైనా పార్టీకి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటారన్న పేరుంది. ప్రజా వ్యతిరేకత ఉన్న నేతలను వదులుకోవడానికీ వెనుకాడబోమని సీఎం చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారు. కానీ స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగుతుండటంతో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునేందుకు తన చర్యలు నష్టం కలిగించకూడదన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే వేటు పడే వారి జాబితా చంద్రబాబు వద్ద సిద్ధంగా ఉందని అంటున్నారు. అయితే లోకల్ వార్ పూర్తయిన తర్వాత మాత్రం ఇక ఉపేక్షించకూడదని చంద్రబాబు భావించారు. అంతకంటే ముందుగా చంద్రబాబు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు త్వరలో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ వర్క్ షాప్ లో మరోసారి వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది.

# విజయ్ సరికొత్త నిర్ణయాలు.. ఆకస్మిక తనిఖీలు.. పాలనలో సంస్కరణలు




**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ సరికొత్త నిర్ణయాలతో ప్రజల మనసులను కొల్లగొడుతున్నారు. తొలిసారి ముఖ్యమంత్రిగా ఎంపికయ్యానన్న ఆలోచన ఆయనలో కనిపించడం లేదు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నేతగా వ్యవహరిస్తున్నారు. అనేక సంస్కరణలు, నిర్ణయాలు, ఆకస్మిక తనిఖీలతో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు విజయ్ ప్రయత్నిస్తున్నారు. చాలా వరకూ ఈ మూడు నెలల కాలంలోనే సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ప్రధానంగా అవినీతి రూపుమాపడానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో పనితీరు మెరుగుపర్చడానికి విజయ్ చేస్తున్న ప్రయత్నాలు ప్రజల్లోకి వెళుతున్నాయి.

**ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు...**

ప్రభుత్వ పాలనలో అవినీతిని రూపుమాపడానికి, సేవలను మెరుగుపరచడానికి 'జీరో టాలరెన్స్' విధానాన్ని అవలంబిస్తూ పలు ఆకస్మిక తనిఖీలు మరియు కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. చెన్నైలోని ఎగ్మోర్ ప్రభుత్వ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చైల్డ్ హెల్త్ లో సీఎం విజయ్ ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో అపరిశుభ్రత, చిన్న పిల్లల వార్డుల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పేదలకు మెరుగైన వైద్యం, పరిశుభ్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చెన్నైలోని సోషల్ జస్టిస్ హాస్టల్‌ను కూడా ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల లేమి, సిబ్బంది ప్రవర్తనపై ఆరా తీశారు.

**సంచలనాత్మక నిర్ణయాలు...**

చెన్నై కార్పొరేషన్ లో జరిగిన అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ నివేదిక ఆధారంగా, రూ. 2.39 లక్షల వరకు సరైన లెక్కలు చూపని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో సహా మొత్తం ఏడుగురు అధికారులను సస్పెండ్ చేస్తూ క్రిమినల్ చర్యలకు ఆదేశించారు. సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం విజయ్ మంత్రులు, ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాఖల్లో అవినీతి జరిగితే మంత్రులను సైతం తొలగిస్తానని, క్లీన్ అండ్ పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమని తేల్చిచెప్పారు.

**రీల్స్ కల్చర్ పై నిషేధం...**

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మంత్రులు, అధికారులు సోషల్ మీడియా రీల్స్ చేయడంపై నిషేధం విధించారు. అధికారిక విధుల్లో ఉన్నప్పుడు ఫోటోలు, వీడియోలకు పరిమితం కాకుండా పరిపాలనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రరాష్ట్రంలో అవినీతిని అరికట్టడానికి ప్రజలు నేరుగా లంచాల గురించి ఫిర్యాదు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వాట్సాప్ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. రైతులను ఆదుకునేందుకు కూడా తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల వద్ద నుంచి బలవంతంగా రుణాల వసూలుకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇలా విజయ్ అన్ని వర్గాల ప్రజల మనసును దోచుకుంటున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## లక్షల ఫీజులు.. అంధకారంలో భవిష్యత్తు.. కెనడాలో 'వర్క్ పర్మిట్' చిక్కుల్లో భారతీయ విద్యార్థులు



లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లిన వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులు.. ముఖ్యంగా భారతీయ విద్యార్థులు ప్రస్తుతం తీవ్ర అనిశ్చితిలో చిక్కుకున్నారు. పోర్టేజ్ కాలేజ్ , కెనడియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్టియోపతిక్ థెరపీ ద్వారా అందించిన 'బిజినెస్ మేనేజ్‌మెంట్ డిప్లొమా' పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులకు పోస్ట్–గ్రాడ్యుయేషన్ వర్క్ పర్మిట్ లభించకపోవడమే ఇందుకు కారణం. ఈ నిర్ణయంతో విద్యార్థులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**నిబంధనల మార్పా? అధికారుల పొరపాటా?**

విద్యార్థుల వాదన ప్రకారం.. తాము వర్క్ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత కెనడా ప్రభుత్వం అకస్మాత్తుగా నిబంధనలను మార్చిందని.. నాన్–క్రెడిట్ ప్రోగ్రామ్‌లను పీజీడబ్ల్యూపీకి అనర్హంగా ప్రకటించిందని ఆరోపిస్తున్నారు. అయితే కెనడా ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా మాత్రం తాము ఎలాంటి కొత్త నిబంధనలను తీసుకురాలేదని స్పష్టం చేసింది. ఇక్కడ విచిత్రమైన విషయం ఏమిటంటే ఇదే కోర్సు పూర్తి చేసిన కొందరు విద్యార్థులకు వర్క్ పర్మిట్ లభించగా మరికొందరికి మాత్రం నిరాకరించడం ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీసింది.

**ఛిన్నాభిన్నమవుతున్న విద్యార్థుల కలలు**

ఈ కోర్సు కోసం విద్యార్థులు కేవలం ట్యూషన్ ఫీజుల రూపంలోనే దాదాపు 32 వేల కెనడియన్ డాలర్లు చెల్లించారు. వసతి, జీవన వ్యయాలు దీనికి అదనం. "నా చదువుల కోసం నా తండ్రి జీవితాంతం కూడబెట్టిన పొదుపు మొత్తం ఖర్చు చేశారు. రెండేళ్ల చదువు పూర్తయిన తర్వాత కెనడాలో ఉద్యోగం చేసి అనుభవం సంపాదిస్తానని భావించాను. కానీ ఇప్పుడు నా భవిష్యత్తు అంధకారంగా కనిపిస్తోంది" అని జస్పిందర్ కౌర్ అనే విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది.

మరో విద్యార్థి ముకుల్ రాణా మాట్లాడుతూ ఇది కేవలం ఒక పరిపాలనా సమస్య మాత్రమే కాదని, వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తున్న "మానవతా సంక్షోభం" అని పేర్కొన్నారు. వర్క్ పర్మిట్ నిరాకరణ వల్ల వేలాది మంది ఉపాధి అవకాశాలను కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అసలు ఏమిటీ పోస్ట్–గ్రాడ్యుయేషన్ వర్క్ పర్మిట్? దీని ప్రాధాన్యత ఏంటి?**

పోస్ట్–గ్రాడ్యుయేషన్ వర్క్ పర్మిట్ అనేది కెనడాలో గుర్తింపు పొందిన విద్యాసంస్థలో అర్హత కలిగిన కోర్సు పూర్తి చేసిన అంతర్జాతీయ విద్యార్థులకు ప్రభుత్వం జారీ చేసే ఓపెన్ వర్క్ పర్మిట్. దీని ద్వారా విద్యార్థులు కెనడాలో ఏ సంస్థలోనైనా ఉద్యోగం చేసి స్థానిక అనుభవాన్ని సంపాదించవచ్చు. ఈ కెనడియన్ వర్క్ అనుభవం భవిష్యత్తులో అక్కడ శాశ్వత నివాస హక్కు పొందేందుకు అత్యంత కీలకంగా ఉపయోగపడుతుంది. ఈ పర్మిట్‌ను కేవలం ఒకసారి మాత్రమే ఇస్తారు, దీనిని మళ్లీ పునరుద్ధరించే అవకాశం ఉండదు.

**బాధ్యత ఎవరిది సోషల్ మీడియాలో హీటెక్కిన చర్చ**

ఈ వివాదంలో కాల్గరీకి చెందిన ప్రముఖ ఇమ్మిగ్రేషన్ న్యాయవాది లారా–ఆన్ గోల్డింగ్ స్పందిస్తూ తమ కార్యాలయాన్ని ఇప్పటికే డజన్ల కొద్దీ బాధిత విద్యార్థులు సంప్రదించారని తమ సంస్థ ఒక్కటే సుమారు 200 మంది విద్యార్థుల కేసులను పరిశీలిస్తోందని వెల్లడించారు. ఈ వివాదంలో కాలేజీల పాత్రపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నప్పటికీ, సంబంధిత విద్యాసంస్థలు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు ఈ అంశంపై సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోర్సు పూర్తయ్యాక వర్క్ పర్మిట్ వస్తుందని నమ్మించి.. విద్యార్థుల నుండి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేసిన విద్యాసంస్థలపైనే అసలు బాధ్యత ఉందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే రెండేళ్ల డిప్లొమా చదివిన ప్రతి ఒక్కరికీ వర్క్ పర్మిట్ లేదా శాశ్వత నివాస హక్కు ఇవ్వాల్సిన అవసరం లేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. లక్షల రూపాయల అప్పులు చేసి కెనడా అడుగుపెట్టిన విద్యార్థుల భవిష్యత్తు ఇప్పుడు ఏం కానుందో అనే సంశయం అందరిలోనూ నెలకొంది.

## ప్రధాని మోదీ కాన్వాయ్‌లోకి 'కదిలే కోట'.. రేంజ్ రోవర్ సెంటినెల్ ప్రత్యేకతలు ఇవే!

దేశ ప్రధానమంత్రి భద్రత అంటే ప్రపంచంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థల్లో ఒకటి. ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడికి వెళ్లినా ఆయన చుట్టూ ప్రత్యేక రక్షణ దళం (ఎస్.పీజీ) నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది. అయితే ఈ భద్రత కేవలం సిబ్బందితోనే పూర్తికాదు. ప్రధాని ప్రయాణించే వాహనం కూడా అంతే అత్యాధునిక రక్షణ వ్యవస్థలతో సిద్ధంగా ఉండాలి. అందుకే ఇప్పుడు ప్రధాని కాన్వాయ్‌లో అత్యంత శక్తివంతమైన రేంజ్ రోవర్ సెంటినెల్ చేరింది. సాధారణ లగ్జరీ ఎస్.యూవీ గా కనిపించే ఈ వాహనం, నిజానికి శత్రువుల పాలిట ఒక కదిలే కోట అని చెప్పాలి. అత్యున్నత రక్షణ ప్రమాణాలు

ఈ ప్రత్యేక రక్షణ వాహనం ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి వీఆర్8 బాలిస్టిక్ సర్టిఫికేషన్ పొందింది. దీని ప్రత్యేకతలు చూస్తే.. అత్యంత శక్తివంతమైన 7.62 ఎంఎం ఆర్మర్ పియర్సింగ్ బుల్లెట్లు సైతం ఈ వాహనం బాడీని లేదా అద్దాలను ఛేదించలేవు. బాంబు దాడులు, గ్రెనేడ్ పేలుళ్లు, భారీ షాక్‌వేవ్‌లను కూడా తట్టుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించారు. కారుకు కేవలం కొద్ది మీటర్ల దూరంలో సుమారు 15 కిలోల బరువైన టీఎన్.టీతో పేలుడు సంభవించినా, లోపల ఉన్నవారి భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని తయారీ సంస్థ స్పష్టం చేసింది.

**రసాయన దాడులు సైతం బేఖాతరు!**

శత్రువులు ఒకవేళ రసాయన దాడులు లేదా ప్రాణహాని కలిగించే విషవాయువులను ప్రయోగించినా ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగదు. ఇందుకోసం కారులో ప్రత్యేకమైన ఆక్సిజన్ సప్లై సిస్టమ్ ఏర్పాటు చేశారు. దీనితో పాటు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించేలా 'ఆటోమేటిక్ ఫైర్ సప్రెషన్ సిస్టమ్' ఇందులో ఉంది. అత్యవసర పరిస్థితుల్లో బయట ఉన్న భద్రతా సిబ్బందితో మాట్లాడటానికి వీలుగా అత్యాధునిక పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా అమర్చారు.

**బరువు 4.4 టన్నులు.. కానీ వేగంలో కింగ్**

భారీ బుల్లెట్ ప్రూఫ్ కవచాలు, ప్రత్యేక స్టీల్ నిర్మాణం కారణంగా ఈ ఎస్.యూవీ బరువు ఏకంగా 4.4 టన్నులకు పైగా ఉంటుంది. బరువు ఎక్కువగా ఉన్నప్పటికీ దీని పనితీరులో ఎలాంటి రాజీ లేదు.ఇందులో అమర్చిన 5.0 లీటర్ సూపర్‌చార్జ్‌డ్ వీ8 ఇంజిన్ 380 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో కేవలం 10.4 సెకన్లలోనే 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదు. గరిష్టంగా గంటకు 193 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే సామర్థ్యం ఈ వాహనానికి ఉంది.

**విలాసానికి మారుపేరు: ఇంటీరియర్ ఫీచర్లు**

బయట నుంచి చూస్తే ఇది ఒక శక్తివంతమైన యుద్ధ వాహనంలా కనిపించినా లోపల మాత్రం అత్యంత విలాసవంతమైన లగ్జరీ క్యాబిన్ ఉంటుంది. ప్రధాని సుదీర్ఘ అధికారిక పర్యటనలు చేసినప్పుడు కూడా అలసట లేకుండా ఉండేలా దీని ఇంటీరియర్‌ను తీర్చిదిద్దారు. ఇందులో అధునాతన టచ్ ప్రో డుయో ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, రెండు 10 అంగుళాల హై–రెజల్యూషన్ టచ్‌స్క్రీన్‌లు, అత్యాధునిక క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్ మరియు అత్యంత సౌకర్యవంతమైన సీట్లను అమర్చారు. భద్రతతో పాటు ప్రయాణ సౌకర్యానికి కూడా ఇందులో సమాన ప్రాధాన్యత లభించింది. ప్రపంచవ్యాప్తంగా అగ్రదేశాల అధినేతలు వినియోగించే అత్యున్నత భద్రతా వాహనాల్లో రేంజ్ రోవర్ సెంటినెల్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఇప్పుడు ఇది ప్రధాని మోదీ కాన్వాయ్‌లో చేరడంతో భారత అత్యున్నత భద్రతా ప్రమాణాలు మరింత బలపడ్డాయని భద్రతా నిపుణులు భావిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికత, అద్భుతమైన రక్షణ వ్యవస్థలు, విలాసవంతమైన సౌకర్యాల కలయికతో రూపొందిన ఈ ఎస్.యూవీ నిజంగానే 'కదిలే కోట' అనే పేరుకు పూర్తి న్యాయం చేస్తోంది.

# అట్లాంటిక్ మహాసముద్రంలో 'శ్మశానవాటిక'... మనుషులుండరు... గుర్రాలదే రాజ్యం!

- అట్లాంటిక్ మహాసముద్రంలో కెనడాకు సమీపంలో సేబుల్ ఐలాండ్
- ఇక్కడ మనుషులు ఉండరు... 500 పైగా అడవి గుర్రాలకు ఆవాసం
- వందల ఓడలు మునిగినందున 'గ్రేవ్ యార్డ్ ఆఫ్ ది అట్లాంటిక్' అని పేరు
- గ్రే సీల్స్, వలస పక్షులకు ఇది కీలక ఆవాస కేంద్రం
- పర్యావరణ మార్పులపై పరిశోధనలకు ఇది ఒక సహజ ప్రయోగశాల



కెనడాలోని నోవా స్కోటియాకు ఆగ్నేయంగా 300 కిలోమీటర్ల దూరంలో అట్లాంటిక్ మహాసముద్రంలో ఓ వింతైన ప్రపంచం ఉంది. దాని పేరు సేబుల్ ఐలాండ్. ఇక్కడ మనుషుల జనాభా సున్నా. రోడ్లు లేవు, నివాసాలు లేవు. కానీ, దాదాపు 500 అడవి గుర్రాలు స్వేచ్ఛగా తిరుగుతూ జీవిస్తున్నాయి. ఇది కేవలం ఇసుకతో ఏర్పడిన ఓ సన్నని చంద్రవంక ఆకారపు ద్వీపం. సుమారు 42 కిలోమీటర్ల పొడవు, 1.5 కిలోమీటర్ల కంటే తక్కువ వెడల్పుతో ఉండే ఈ ప్రాంతం నిరంతరం గాలులు, తుపానుల తాకిడికి తన రూపాన్ని మార్చుకుంటూ ఉంటుంది. తరచూ మారే ఇసుక దిబ్బలు, దట్టమైన పొగమంచు, భయంకరమైన వాతావరణం కారణంగా ఈ ప్రాంతంలో 350కి పైగా చారిత్రక నౌకలు మునిగిపోయాయి. అందుకే దీనికి 'గ్రేవ్ యార్డ్ ఆఫ్ ది అట్లాంటిక్' (అట్లాంటిక్ స్మశానవాటిక) అనే పేరుంది. ఇంతటి ప్రమాదకరమైన ప్రదేశంలో వందల ఏళ్లుగా అడవి గుర్రాలు మనుగడ సాగిస్తుండటం ఓ అద్భుతం. 18వ శతాబ్దంలో వలసవాదులు కొన్ని గుర్రాలను ఇక్కడికి తీసుకొచ్చి వదిలేశారని, అవే నేటి తరానికి మూలాలని చరిత్రకారులు భావిస్తున్నారు.

ఈ ద్వీపానికి ప్రధాన ఆకర్షణ ఇక్కడి అడవి గుర్రాలే. వీటికి ఎలాంటి వైద్య సంరక్షణ గానీ, ఆహారం అందించడం గానీ జరగదు. ఇవి పూర్తిగా ప్రకృతిపైనే ఆధారపడి జీవిస్తాయి. ద్వీపంలోని గడ్డి, మంచినీటి చెరువులే వీటికి ఆధారం. ఇక్కడి కఠిన వాతావరణానికి అలవాటుపడిన ఈ గుర్రాలు పొట్టిగా, దృఢంగా, దట్టమైన వెంట్రుకలతో ఉంటాయి. వీటి మనుగడ, జన్యువులు, ప్రవర్తనపై శాస్త్రవేత్తలు అధ్యయనాలు చేస్తున్నారు. ఈ గుర్రాలను చట్టపరంగా సంరక్షిస్తున్నారు.

గుర్రాలే కాకుండా, సేబుల్ ఐలాండ్ అనేక ఇతర జీవరాశులకు స్వర్గధామం. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రే సీల్స్ సంతానోత్పత్తి కేంద్రాలలో ఇది ఒకటి. ప్రతి ఏటా ఇక్కడ వేలాది సీల్ పిల్లలు జన్మిస్తాయి. వీటితో పాటు హార్బర్ సీల్స్, తిమింగలాలు, డాల్ఫిన్లు, అట్లాంటిక్ షైవే మీదుగా ప్రయాణించే వలస పక్షులకు ఇది ఒక ముఖ్యమైన విడిది కేంద్రం.

పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన ఈ ద్వీపాన్ని కెనడా ప్రభుత్వం 'సేబుల్ ఐలాండ్ నేషనల్ పార్క్ రిజర్వ్'గా ప్రకటించి, ప్రజల ప్రవేశాన్ని కఠినంగా నియంత్రిస్తోంది. వాతావరణ మార్పుల ప్రభావం, తీరప్రాంత కోత, జంతువుల మనుగడ వంటి అంశాలపై అధ్యయనం చేసేందుకు ఇది ఒక సహజ ప్రయోగశాలగా ఉపయోగపడుతుంది. మానవ ప్రమేయం లేని ఈ అద్భుత ప్రపంచాన్ని వీలైనంత సహజంగా కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం.

# మళ్ళీ పుడతామా...ఏంటి ?

అవును మళ్ళీ పుడతామా ఏంటి. ఇది వేదాంతం ఒంటబట్టిన వారికి మాత్రమే కాదు ప్రతీ సాధారణ మనిషిలో తలెత్తే ప్రశ్న. దీనిని పాజిటివ్ గా తీసుకోవచ్చు. అలాగే నెగిటివ్ గా తీసుకున్న వారు కూడా ఉన్నారు. ఉన్నది ఒక్కటే జీవితం కాబట్టి ఈ జీవితమంతా తమకు తోచిన విధంగా ఆనందంగా విలాసంగా గడిపేస్తే పోలా అని ఆలోచించే వారు కూడా ఉన్నారు. అయితే ఇలాంటి ప్రశ్నలు తలెత్తినపుడల్లా జన్మల గురించి కూడా ఆలోచనలు వస్తూంటాయి. మళ్ళీ జన్మ ఉంటుందా ఉంటే ఎలా ఉంటుంది అన్నది కూడా చాలా మంది ఆలోచిస్తూంటారు. వచ్చే జన్మ గత జన్మ ఇలా చర్చలు చేసే వారు కూడా సగటు జనాల నుంచి వేదాంతులు మేధావుల దాకా ఉన్నారు. ఇంతకీ జన్మలు ఉన్నాయా. ఒక్కటే జీవితం అంటున్నారు కదా మరి ఇక్కడితో సరి అయిపోతే ఎలా అన్నది కూడా ప్రశ్నగా ముందుకు వస్తున్న నేపధ్యం ఉంది.



**ఆధ్యాత్మిక కోణంలో :**

అయితే జన్మలు ఉన్నాయి అని అవి ఒక్కటి కాదు వేల వేలు అని ఆధ్యాత్మికత చెబుతోంది. మనిషి అంటే కేవలం కంటికి కనిపించే శరీరం కాదని అది పంచ భూత మిళితం అని అంటారు. ఇక్కడ శరీరం ఇక్కడే పంచ భూతాలలో విలీనం అయ్యాక లోపల ఉన్న ఆత్మ మాత్రం పదిలంగానే ఉంటుందని అది కొత్త శరీరం వెతుక్కునే పనిలో ఉంటుందని అలా జన్మ జన్మలు కొనసాగుతూనే ఆత్మ శాశ్వతంగా ఉంటుందని ఆధ్యాత్మికత చెబుతోంది. ఇక గత జన్మల గురించి అలాగే వచ్చే జన్మల గురించి భారతీయ ఆధ్యాత్మికతలో చాలా లోతైన విశ్లేషణ ఉంది. పైగా ఇదంతా కర్మ సిద్ధాంతం మీద ఆధారపడి ఒక సైకిల్ గా సాగుతుందని కూడా చెబుతుంది.

**చేసుకున్న దాని ఫలితమే :**

ఏ జీవుడు అయినా తాను ప్రస్తుత జన్మలో చేసుకున్న దాని ఫలితమే వచ్చే జన్మ వస్తుందని కూడా కర్మ సిద్ధాంతం చెబుతుంది. అంటే గత జన్మలో మనం చేసిన మంచి లేదా చెడు కర్మల ఆధారంగానే ప్రస్తుత జన్మ ఆధారపడి ఉంటుందని అంటుంది. అయితే గత జన్మ జ్ఞాపకాలు సాధారణంగా ఏ మనిషికి గుర్తుండవు. ఇవి మనసులో అచేతనంగా సబ్ కాంక్షస్ లో నిక్షిప్తం అయి ఉంటాయని అంటారు. ఇక భగవద్గీతలో చెప్పినట్లుగా ఆత్మకు చావు లేదని ఉంది. మరణం తర్వాత ఆత్మ తన కర్మల ఆధారంగా మరో శరీరాన్ని ధరిస్తుందని కూడా ఆధ్యాత్మిక కోణంలో చెబుతారు.

**పునర్జన్మలు ఉన్నాయా :**

మనిషి మళ్ళీ మళ్ళీ పుడతాడా పునర్జన్మలు ఉన్నాయా అంటే వీటికి శాస్త్రీయ ఆధారాలు అయితే లేవు. ప్రతీదీ సైన్స్ కి అందుతుందా అంటే దానికి కూడా చెప్పడం కష్టమే. కానీ మత విశ్వాసాలను గట్టిగా నమ్మేవారు మాత్రం పుట్టిన ప్రతీ జీవికి మరణం తప్పదని అలాగే తిరిగి జననం తప్పదని అంటారు. ఇక పునర్జన్మలు అన్నది యుగాలకు అతీతంగా జరుగుతున్న చర్చ. దానికి లాజికల్ ఎండ్ అన్నది లేదు. ఇది అనేక కాలాలుగా నమ్మకం మీదనే ఆధారపడి సాగుతోంది. ఒక విధంగా చెప్పాలంటే సైన్స్ తత్వశాస్త్రం మధ్య తీవ్రమైన చర్చనీయాంశంగా ఈ పునర్జన్మల విషయం ఉంది.

**సైన్స్ చెప్పేది ఇదే :**

ఆధ్యాత్మిక భావన చూస్తే జన్మలు ఎన్నో ఉంటాయి. ఆత్మకు జన్మలు ఎత్తడమే పని అని కూడా గట్టిగా చెబుతుంది. అయితే సైన్స్ మాత్రం దానిని కొట్టిపారేస్తోంది. శాస్త్రీయ దృక్పథం నుంచి చూస్తే ఇవన్నీ నమ్మకాలు అని అంటోంది. అలాగే ఆధునిక వైద్యం సైన్స్ ప్రకారం చూసినా పునర్జన్మలకు ఎలాంటి ఆధారాలు లేవు. మనిషి మరణించిన తర్వాత మెదడు పనిచేయడం ఆగిపోతుంది. ఆ తరువాత ఇక ఏమీ ఉండదని అంటుంది. అంటే ఆ మనిషి జీవితం అక్కడితో ఆగిపోతుంది అని సైన్స్ అంటుంది. ఆత్మ అన్నది సైన్స్ దృష్టి కోణంలో లేదు. కాబట్టి పునర్జన్మల విషయంలో సైన్స్ ఏ ఆధారాలూ లేవని అంటుంది.

**జీవ సంబంధమైన ప్రక్రియగానే :**

సైన్స్ ప్రకారం చూస్తే మనిషి పుట్టుక చావూ రెండూ ఒక జీవ సంబంధమైన ప్రక్రియగానె ఉంటుంది. అండం–శుక్రకణాల కలయికతో పిండం ఏర్పడటం అనేది ఒక జీవసంబంధమైన ప్రక్రియగా సైన్స్ చెబుతుంది. అయితే పూర్వ జన్మల గురించి అనేక రకాల పరిశోధనలు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు తమ పూర్వ జన్మల గురించి చెప్పిన విషయాలపై దశాబ్దాల పాటు అనేక రకాలుగా అంతర్జాతీయ స్థాయిలోనే పరిశోధనలు చేశారు. కానీ వీటిని చాలా మంది శాస్త్రవేత్తలు ఖండించారు. మొత్తం మీద చూస్తే ఆధారాలు ఉంటేనే నమ్ముతామని సైన్స్ అంటుంది. ఆధ్యాత్మికతకు ఆధారాలు ఏమిటి అని మరో వైపు వాదనలు ఉన్నాయి. ఈ రెండింటి మధ్యన మాత్రం అలా చర్చలు సాగుతూనే ఉన్నాయి. దాంతో పునర్జన్మ అనేది పూర్తిగా విశ్వాసం నమ్మకానికి సంబంధించిన అంశంగానే ఈ రోజుకీ మిగిలిపోయింది. అంతే కాదు భౌతిక శాస్త్రానికి ఇది అంతుచిక్కని విషయంగానే మిగిలిపోయిందని అంటున్నారు.

# కలకలం.. హైదరాబాద్ ఫేమస్ పార్క్‌లో 20 అడుగుల భారీ కొండ చిలువ..

హైదరాబాద్ నగర నడిబొడ్డున పచ్చని పక్రృతికి నిలయమైన కాసు బ్రహ్మానందరెడ్డి (కేబీఆర్) నేషనల్ పార్క్ మరోసారి వార్తల్లో నిలిచింది. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న నగరంలో వన్యప్రాణుల ఉనికిని చాటుతూ.. పార్క్‌లోని వాకింగ్ ట్రాక్ సమీపంలో ఒక భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడం ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



**భయాందోళనలో వాకర్లు.. నెట్టింట వైరల్ వీడియో**

వైరల్ అవుతున్న వీడియో ప్రకారం.. పార్క్‌లోని వాకింగ్ ట్రాక్ పక్కనే ఉన్న గడ్డి పొదల మధ్య నుండి ఒక భారీ పైథాన్ నెమ్మదిగా రోడ్డుపైకి రావడం కనిపించింది. ఉదయం, సాయంత్రం వేళల్లో అక్కడ వాకింగ్ చేసే నగరవాసులు ఈ దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. సోషల్ మీడియా వినియోగదారుల అంచనా ప్రకారం.. వీడియోలో కనిపిస్తున్న పాము దాదాపు 20 అడుగుల పొడవు ఉండవచ్చని తెలుస్తోంది. ఈ పైథాన్ చాలా భారీగా ఉండటంతో పాటు అత్యంత నెమ్మదిగా కదులుతుండటాన్ని బట్టి, అది ఇటీవలే ఏదైనా పెద్ద జంతువును మింగి ఉండవచ్చని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ పాము పొడవుపై కానీ, దాని ఆరోగ్య పరిస్థితిపై కానీ అటవీ శాఖ లేదా పార్క్ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

**నగర జీవ వైవిధ్యానికి గుండెకాయ "కేబీఆర్"**

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ మధ్య విస్తరించి ఉన్న కేబీఆర్ పార్క్ కేవలం నగరవాసుల వాకింగ్ స్పాట్ మాత్రమే కాదు. ఇది నగర కాలుష్యాన్ని తగ్గించే ఒక ఊపిరితిత్తి లాంటిది. సహజ ఆవాసంగా అనేక రకాల పక్షులు, సరీసృపాలు, చిన్న అడవి జంతువులకు ఇది సురక్షితమైన ఆశ్రయం. పాములు, ముంగిసలు, నెమళ్లు, వివిధ జాతుల అరుదైన పక్షులు , వందలాది సీతాకోకచిలుకలకు ఈ పార్క్ సహజ సిద్ధమైన నివాసంగా నిలుస్తోంది.

కేబీఆర్ వంటి సహజ అడవి ప్రాంతాల్లో పైథాన్‌లు ఉండటం అసాధారణం ఏమీ కాదు. ఇవి సాధారణంగా మనుషులపై దాడి చేయవు. తమకు ప్రమాదం పొంచి ఉందని భావించినప్పుడే రక్షించుకోవడానికి ప్రయత్నిస్తాయి. కాబట్టి పార్క్‌కు వచ్చేవారు వన్యప్రాణులను చూసినప్పుడు వాటిని రెచ్చగొట్టకుండా, దూరంగా ఉంటూ వెంటనే పార్క్ సిబ్బందికి సమాచారం అందించడం శ్రేయస్కరం.

**పరిరక్షణపై మళ్లీ మొదలైన చర్చ**

ఈ వైరల్ వీడియో కేవలం ఆందోళనను మాత్రమే కాదు, ఒక ముఖ్యమైన సామాజిక చర్చను కూడా తెరపైకి తెచ్చింది. గతంలో నగరాభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో కేబీఆర్ పార్క్ భూభాగాన్ని, దాని చుట్టూ ఉన్న బఫర్ జోన్‌ను తగ్గించేందుకు ప్రయత్నాలు జరిగినప్పుడు పర్యావరణవేత్తలు, ప్రకృతి ప్రేమికులు పెద్ద ఎత్తున ఉద్యమించారు.

ప్రస్తుతం కనిపిస్తున్న ఈ భారీ కొండచిలువ.. నగరంలో ఇంకా వన్యప్రాణుల సహజ సిద్ధమైన జీవనవ్యవస్థ సజీవంగా ఉందనడానికి నిదర్శనం. ఇలాంటి అర్బన్ ఫారెస్ట్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే కాకుండా ప్రతి పౌరుడిపైనా ఉందని పర్యావరణ శ్రేయోభిలాషులు స్పష్టం చేస్తున్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చదనాన్ని అందించాలంటే కేబీఆర్ పార్క్ వంటి విలువైన సహజ వనరులను ఎలాంటి ఆటంకాలు లేకుండా పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రైవేట్ బ్యాంకుల హవా.. లాభాల్లో ఐసీఐసీఐ, కోటక్, యాక్సిస్ దూకుడు




ముంబై: దేశీయ బ్యాంకింగ్ రంగంలోని నాలుగు పెద్ద ప్రైవేట్ బ్యాంకులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026--27) మొదటి క్వార్టర్ (క్యూ1) ఫలితాలను శనివారం వెల్లడించాయి. ఐసీఐసీఐ, కోటక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకుల నికర లాభం రెండంకెల వృద్ధిని నమోదు చేయగా, దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ మాత్రం స్వల్ప వృద్ధితో స్థిరమైన ఫలితాలను ప్రకటించింది.

| బ్యాంక్ పేరు | నికర లాభం | వృద్ధి (ఏడాదిలెక్కన) | నికర వడ్డీ ఆదాయం | వృద్ధి |
|---|---|---|---|---|
| హెచ్‌డీఎఫ్‌సీ | రూ. 19,060 కోట్లు | 5శాతం | రూ. 33,534 కోట్లు | 7% |
| ఐసీఐసీఐ | రూ. 14,805 కోట్లు | 15.9శాతం | రూ. 24,384 కోట్లు | 12.7% |
| కోటక్ | రూ. 4,123 కోట్లు | 25.6శాతం | రూ. 7,928 కోట్లు | 9.2% |
| యాక్సిస్ | రూ. 7,113 కోట్లు | 22.5శాతం | రూ. 14,646 కోట్లు | 8% |

1) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రాస్ ఎన్‌పీఏల విలువ ఏప్రిల్--జూన్ (క్యూ1) లో 3శాతం తగ్గి రూ. 35,846 కోట్లకు చేరాయి. గ్రాస్ ఎన్‌పీఏల రేషియో 1.17శాతం కాగా, నెట్ ఎన్‌పీఏ 0.41శాతంగా ఉంది. ఈ ఏడాది మార్చి క్వార్టర్‌తో పోలిస్తే స్వల్పంగా పెరిగింది. ప్రొవిజన్లు 79శాతం తగ్గి రూ. 3,060 కోట్లకు చేరాయి.

2) ఐసీఐసీఐ బ్యాంక్ ఇచ్చిన రుణాలు 19.6శాతం వృద్ధి చెంది రూ. 16.31 లక్షల కోట్లకు, డిపాజిట్లు 14శాతం వృద్ధితో రూ. 18.34 లక్షల కోట్లకు చేరాయి. ముఖ్యంగా రూరల్ లోన్లు 35.4శాతం వృద్ధి చెందాయి. గ్రాస్ ఎన్‌పీఏల రేషియో1.38శాతానికి, నెట్ ఎన్‌పీఏల రేషియో 0.35శాతానికి మెరుగయ్యాయి.

3) కోటక్ బ్యాంక్ ఇచ్చిన లోన్లు 15శాతం పెరిగి రూ. 5.12 లక్షల కోట్లకు, డిపాజిట్లు 12శాతం పెరిగి రూ. 5.72 లక్షల కోట్లకు చేరాయి. గ్రాస్ ఎన్‌పీఏల రేషియో 1.18శాతం వద్ద స్థిరంగా ఉంది. నెట్ ఎన్‌పీఏల రేషియో మాత్రం ఈ ఏడాది మార్చి క్వార్టర్‌లో 0.25 శాతం ఉంటే 0.27 శాతానికి స్వల్పంగా పెరిగింది.

4) యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ జారీలు మార్చి క్వార్టర్ (11 లక్షల) తో పోలిస్తే క్యూ1లో 9.2 లక్షలకు తగ్గాయి. గ్రాస్ ఎన్‌పీఏ రేషియో 1.23 శాతం నుంచి 1.28శాతానికి స్వల్పంగా పెరిగాయి.

# మీరు స్మార్ట్ వాచ్ వాడితే ఇది తెలుసుకొని తీరాలి.. అర్ధరాత్రి వచ్చే అలర్ట్స్‌తో ఎంత డేంజరంటే..



మీరు స్మార్ట్ వాచ్ వాడుతుంటే.. ఏదో ఒక రోజు మిడ్ నైట్ అలర్ట్స్ మీలో టెన్షన్ క్రియేట్ చేసిన సిచువేషన్ ఉండే ఉంటుంది కదా. ముఖ్యంగా గుండెకు సంబంధించిన హార్ట్ అలర్ట్ వస్తే ఆ టెన్షన్ తో తెలవారే వరకు నిద్ర పట్టకపోవచ్చు కదా. స్మార్ట్ వాచ్ ఇచ్చే హెల్త్ అలర్ట్స్ మంచివే అయినప్పటికీ.. అర్ధరాత్రి సడెన్ గా వచ్చే అలర్ట్స్ తెచ్చే కొత్త సమస్యలపై డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

స్మార్ట్‌వాచ్‌లు అనవసర ప్యానిక్ కలిగిస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. స్మార్ట్‌వాచ్ నుంచి మధ్యరాత్రి వచ్చే హార్ట్ రేట్ స్పైక్ లేదా ఆక్సిజన్ డ్రాప్ అలర్ట్ చాలా మందిని భయపెడుతోంది. శరీరం సాధారణంగా ఉన్నా, వాచ్ చూపించిన ఒక్క సంఖ్యకు భయపడి డాక్టర్ల వద్దకు వెళ్తున్నారు. ఇలాంటి వేరబుల్-ఇండ్యూస్డ్ హెల్త్ యాంగ్జైటీ పెరుగుతోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

డాక్టర్ల అభిప్రాయం ప్రకారం.. చాలా మంది రోగులు లక్షణాలు లేకుండానే వాచ్‌లో హార్ట్ రేట్ 140కి పెరిగింది లేదా నిద్రలో ఆక్సిజన్ తగ్గింది అని చెప్పుకుంటూ వస్తున్నారు. అతిగా హెల్త్ మానిటరింగ్ చేయడం వల్ల స్ట్రెస్ పెరిగి, అసిడ్ రిఫ్లక్స్, ×దీూ వంటి సమస్యలు వస్తున్నాయి. ఆందోళన వల్లే శరీరంలో నిజమైన సమస్యలు తలెత్తవచ్చు.

**పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ:**
స్మార్ట్‌వాచ్‌లు కేవలం అడుగులు లెక్కించడం ఒక్కటే కాకుండా చాలా పనులు చేసిపెడుతుంటాయి. గుండె స్పందన రేటు, రక్తంలో ఆక్సిజన్ , నిద్ర, ఒత్తిడి స్థాయిలు, ఫిజికల్ యాక్టివిటీస్, కొంతమందిలో ఏట్రియల్ ఫిబ్రిలేషన్ (ూఖీఐఎ)ను కూడా గుర్తిస్తాయి.

ఈ ఫీచర్లు లక్షలాది మందిని అలర్ట్ గా ఉండటానికి, వారి నిద్ర అలవాట్లను మార్చుకోవడానికి, లాంగ్ రన్ లో ఆరోగ్య ధోరణులను పర్యవేక్షించడానికి ఉపయోగపడుతున్నాయి.

అపోలో అథ్లక్స్ హాస్పిటల్, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ సీనియర్ కన్సల్టెంట్ ప్రకారం.. హెల్త్ అలర్ట్స్ ఇచ్చే డివైజ్ లను పదే పదే వాడటం హానికరం అని చెబుతున్నారు. ఆరోగ్య పర్యవేక్షణ కోసం అందుబాటులోకి తెచ్చిన డివైజ్ లు.. ప్రజల్ని మరింత భయభ్రాతులకు గురిచేస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

**స్మార్ట్‌వాచ్ ఎలా వాడాలి..?**
స్మార్ట్‌వాచ్ డేటాను డయాగ్నోసిస్ కు కాకుండా గైడెన్స్ కోసం మాత్రమే వాడితే ఇబ్బంది లేదని చెబుతున్నారు. ఎప్పటికప్పుడు వచ్చే విడివిడి రీడింగ్‌లకు బదులుగా లాంగ్ టర్మ్ హెల్త్ ట్రెండ్ పై దృష్టి పెట్టడం మంచిది. ఒకే ఒక్క అబ్నార్మల్ హెచ్చరిక చూసి కంగారు పడకండి. ఏదో తప్పు ఉందని భావించే ముందు వచ్చిన రీండింగ్ ను మరోసారి చూసుకోవాలి.ఎక్సర్సైజ్, స్ట్రెస్, నిద్రపోకపోవడం లేదా వంటి అంశాలు రీడింగులను ప్రభావితం చేస్తాయి. వాటి గురించి తెలుసుకోండి.

అయితే స్మార్ట్ వాచ్ అలర్ట్స్ లలో అబ్ నార్మల్ వ్యాల్యూస్ పదే పదే వస్తే.. అప్పుడు డాక్టర్ ను సంప్రదించడం మంచిది. అదే విధంగా ఛాతీ నొప్పి, స్పృహ కోల్పోవడం, తీవ్రమైన ఆయాసం లేదా నిరంతర గుండె దడ వంటి లక్షణాలకనిపించినా డాక్టర్ ను కలవడం మంచిది.

# బంగారంలా కనిపిస్తుంది.. కానీ అసలు నిజం వేరే! ఫిఫా ట్రోఫీపై 5 ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్స్!



ప్రపంచంలోనే అతిపెద్ద ఫుట్‌బాల్ పండగ ఫిఫా వరల్డ్ కప్ ముగింపు దశకు చేరుకుంది. న్యూజెర్సీ వేదికగా ఈరోజు ( సోమవారం, జూలై 19) జరగబోయే హై-వోల్టేజ్ ఫైనల్ మ్యాచ్‌లో అర్జెంటీనా వర్సెస్ స్పెయిన్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ మెగా సమరంలో గెలిచిన జట్టు ముద్దాడే ప్రతిష్టాత్మక ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీ గురించి చాలా మందికి తెలియని కొన్ని ఆసక్తికరమైన నిజాలు ఇప్పుడు చూద్దాం.

**ప్యూర్ గోల్డ్‌తో తయారీ:**
ఈ ఐకానిక్ వరల్డ్ కప్ ట్రోఫీ చూడటానికి ఎంత అందంగా ఉంటుందో, ఎత్తుకోవడానికి అంత బరువుగా ఉంటుంది. ఈ ట్రోఫీ మొత్తం బరువు 6.142 కిలోగ్రాములు (సుమారు 13.5 పౌండ్లు) ఉంటుంది. ఇందులో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఈ మొత్తం బరువులో ఏకంగా 5.092 కిలోగ్రాములు కేవలం ప్యూర్ గోల్డ్ (నిఖార్సయిన రంగు బంగారం) ఉండటం విశేషం.

**టోర్నమెంట్ తర్వాత మారే బాటమ్ డిస్క్:**
ప్రతిసారి వరల్డ్ కప్ ముగిసిన తర్వాత కొత్త ఛాంపియన్‌గా నిలిచిన దేశం పేరును ట్రోఫీ కింద ఉండే ఒక ప్రత్యేకమైన డిస్క్‌పై రాస్తారు. అనంతరం, ఈ బాటమ్ డిస్క్‌ను తొలగించి జ్యూరిచ్‌లోని ఫిఫా మ్యూజియం కలెక్షన్‌లో భద్రపరుస్తారు. మళ్లీ కొత్త హిస్టరీ రాయడం కోసం ట్రోఫీ కింద సరికొత్త డిస్క్‌ను అమర్చుతారు.

**ఇది ఒరిజినల్ ట్రోఫీ కాదు:**
ప్రస్తుతం మనం చూస్తున్న ఈ గోల్డెన్ ట్రోఫీ 1974 నుంచి మాత్రమే వాడుకలో ఉంది. అంతకుముందు విజేతలకు జూల్స్ రిమెట్ ట్రోఫీ ని అందించేవారు. అయితే 1970లో బ్రెజిల్ జట్టు మూడోసారి వరల్డ్ కప్ గెలవడంతో, అప్పటి రూల్స్ ప్రకారం ఆ ఒరిజినల్ ట్రోఫీని శాశ్వతంగా తమ వద్దే ఉంచుకునే అవకాశాన్ని బ్రెజిల్ దక్కించుకుంది. ఆ తర్వాతే ఈ సరికొత్త బంగారు ట్రోఫీని డిజైన్ చేశారు.

**ముట్టుకుంటే రూల్స్ బ్రేక్.. నో టచ్ రూల్స్:**
ఈ ప్రతిష్టాత్మక ట్రోఫీని ఎవరు పడితే వారు తాకడానికి వీల్లేదు. దీనిపై ఫిఫా చాలా కఠినమైన నిబంధనలను అమలు చేస్తుంది. కేవలం మూడు వర్గాల ప్రజలు మాత్రమే ఈ ట్రోఫీని నేరుగా చేతులతో తాకవచ్చు. 1. ఫిఫా ప్రెసిడెంట్, 2. వరల్డ్ కప్ విజేతలు (ఆటగాళ్లు, కోచ్‌లు), 3. వివిధ దేశాల అధినేతలు (ప్రెసిడెంట్‌లు లేదా రాజులు). వీరు తప్ప మరెవరైనా ఈ ట్రోఫీని పట్టుకోవాలంటే ఖచ్చితంగా చేతులకు గ్లోవ్స్ ధరించాలనే రూల్ ఉంది.

**రియల్ ట్రోఫీని విజేతలు సొంతం చేసుకోలేరు:**
ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో కప్ కొట్టిన ఆనందంలో ఆటగాళ్లు ముద్దాడే ఆ ఒరిజినల్ సాలిడ్ గోల్డ్ ట్రోఫీ ఎప్పటికీ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్ ఫిఫా మ్యూజియంలోనే భద్రంగా ఉంటుంది. గెలిచిన దేశాలు ఈ ఒరిజినల్ కప్‌ను తమ దేశానికి తీసుకెళ్లలేవు. దానికి బదులుగా, విజేతగా నిలిచిన జట్టుకు అసలు ట్రోఫీని పోలిన నకిలీ ట్రోఫీ ని శాశ్వతంగా అందజేస్తారు.

## అంతర్జాతీయ నగరాల కంటే మన ఢిల్లీనే నయం.. డేటింగ్, లివింగ్ ఖర్చు అన్నీ అగ్గువే..!



న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత చౌకైన రొమాంటిక్ డేట్ నగరంగా ఢిల్లీ నిలిచింది. డాయిష్?బ్యాంక్? రిపోర్ట్ ప్రకారం.. మన దేశ రాజధానిలో డేట్ కోసం సగటున రూ.9,920 ఖర్చవుతుండగా, జెనీవాలో అత్యధికంగా రూ.45,750 చెల్లించాల్సి వస్తోంది. ఈ డేట్?లో వైన్ బాటిల్, జీన్స్, డ్రెస్, రెండు కాఫీలు, ఇద్దరి భోజనం, రెండు సినిమా టిక్కెట్లు, రవాణా, ఐదు కిలోమీటర్ల ట్యాక్సీ ప్రయాణ ఖర్చులు ఉన్నాయి. మరోవైపు బ్రాడ్ బ్యాండ్ నెట్?ప్లాన్?నెల ధర ఢిల్లీలో రూ.703 ఉంది. ప్రపంచంలోనే అత్యంత చౌకైన ఇంటర్నెట్ అందిస్తున్న నగరంగా నిలిచింది. ఖర్చులు తక్కువగా ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజల జీతాలు మాత్రం తక్కువ. ఇక్కడి సగటు నెలవారీ నికర జీతం రూ.51,800 ఉంది. ఇది న్యూయార్క్ జీతాల్లో 10 శాతమే. జీతాల జాబితాలో జ్యూరిచ్ నగరం రూ.8.05 లక్షల సగటు జీతంతో మొదటిస్థానంలో నిలిచింది. ఢిల్లీలో స్థిరాస్తులు, మద్యం ధరలూ తక్కువగానే ఉన్నాయని ఈ రిపోర్ట్? వెల్లడించింది.

## ఈ వారం మార్కెట్లోకి 5 కొత్త ఐపీఓలు.. 4 లిస్టింగ్‌లు.. మెయిన్ బోర్డ్‌పైనే అందరి కన్ను




ముంబై: ఈ వారం కూడా దేశీయ ప్రైమరీ మార్కెట్ (ఐపీఓ) జోరు కొనసాగనుంది. మొత్తం 5 కొత్త ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ కోసం రానుండగా, 4 కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ కాబోతున్నాయి. ముఖ్యంగా మెయిన్‌బోర్డ్ విభాగంలో ఎక్స్‌ట్రానెట్ టెక్నాలజీస్, క్యూబ్ హైవేస్ ట్రస్ట్ ఇన్విట్‌లపై ఇన్వెస్టర్ల ముందుకొస్తున్నాయి.

1) ఎక్స్‌ట్రానెట్ టెక్నాలజీస్ : ఈ కంపెనీ ఐపీఓ జులై 23న ప్రారంభమై 27న ముగుస్తుంది. మొత్తం రూ. 166.8 కోట్లు సేకరించనున్నారు. షేరు ధర రూ. 120 --- రూ. 127 గా నిర్ణయించారు. ఒక లాట్‌కు 110 షేర్లు (కనీస పెట్టుబడి రూ. 13,970). ఈ ఐటీ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను అప్పుల చెల్లింపు, హార్డ్‌వేర్ కొనుగోళ్లకు వాడనుంది.

2) క్యూబ్ హైవేస్ ట్రస్ట్ ఇన్విట్: ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 5 వేల కోట్లను సేకరించాలని కంపెనీ చూస్తోంది. ఐపీఓ ఈ నెల 22న ఓపెనై, 24న ముగుస్తుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో దీర్ఘకాలంలో లాభాలను పొందడానికి ఇది అనుకూలం.

3) గల్ఫ్ లాయిడ్స్ ఇండియా, మెటాలిక్ టెక్నోఫోర్జ్, శ్రీ బాలాజీ మాలా టెక్స్‌టైల్స్ కంపెనీల ఎస్ఎంఈ ఐపీఓలు ఈ నెల 20 నుంచి 24 వరకు జరుగుతాయి.

4) గత వారం ముగిసిన ఐపీఓలలో ఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ లిస్టింగ్‌పై భారీ అంచనాలున్నాయి. రూ. 9,813 కోట్ల ఈ అతిపెద్ద ఐపీఓ ఏకంగా 40 రెట్లు పైగా సబ్‌స్క్రయిబ్ అయి, రూ. 2.98 లక్షల కోట్ల విలువైన బిడ్స్ అందుకుంది. గ్రే మార్కెట్ ప్రీమియం 16 శాతం ఉండటంతో ఇన్వెస్టర్లు లిస్టింగ్ గెయిన్స్ ఆశిస్తున్నారు. మరోవైపు మిల్‌వర్క్స్ టెక్నాలజీస్ 100శాతం పైగా జీఎంపీతో దూసుకుపోతోంది. ఆల్పైన్ టెక్స్‌వరల్డ్, సోటెఫిన్ భారత్ లిస్టింగ్‌లపై కూడా ఇన్వెస్టర్లు దృష్టి పెట్టనున్నారు.

## హైదరాబాద్ టీ -- హబ్‌లో అండ్ పర్పస్ ఫోరం సదస్సు




సోషల్‌ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్, సస్టయినబిలిటీ, కార్పొరేట్‌సోషల్‌రెస్పాన్సిబిలిటీపై చర్చించడానికి అండ్ పర్పస్ ఫోరమ్ హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో సదస్సు నిర్వహించింది. ప్రభుత్వం, పరిశ్రమలు, స్టార్టప్‌లు, విద్యారంగానికి చెందిన 200మందికిపైగా ప్రముఖులు పాల్గొన్నారు. భారతదేశ సర్క్యులర్ ఎకానమీ పర్యావరణ బాధ్యత మాత్రమే కాదని, 2030 నాటికి 300 నుంచి 400 బిలియన్ డాలర్ల విలువైన ఆర్థిక అవకాశాలను అందిస్తుందని ఆర్ఈ సస్టైనబిలిటీ సీఈఓ మసూద్ మల్లిక్ తెలిపారు. అన్ని రంగాలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఈ స్థాయి వృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నెలకు రూ.80 వేల అద్దె ఆదాయం.. అయినా 12 గంటలు క్యాబ్ నడుపుతున్నాడు.. కారణం గుండెల్ని పిండేస్తోంది!

డబ్బు ఉంటే పని ఎందుకు చేయాలి? అనే ప్రశ్నకు ఢిల్లీలోని ఓ ఉబెర్ డ్రైవర్ తన జీవితంతోనే సమాధానం చెబుతున్నాడు. నెలకు రూ.80 వేల అద్దె ఆదాయం వస్తున్నా.. రోజూ 12 గంటలు క్యాబ్ నడుపుతున్నాడు. అదనంగా డబ్బు సంపాదించాలనే ఆశతో కాదు. తనను ఎవరూ పనికిరాని వ్యక్తిగా చూడకూడదనే ఆత్మగౌరవంతో. ఈ కథను ఓ కంటెంట్ క్రియేటర్ సోషల్ మీడియాలో పంచుకోవడంతో వేలాది మందిని ఆలోచింపజేస్తోంది.ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ ఆస్థా సేథ్ తన పోస్టులో ఈ డ్రైవర్ గురించి వివరించింది. బిహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన ఆయన గతంలో ఢిల్లీలో బంధువుకు చెందిన ఓ ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. అయితే గతేడాది గుండెపోటు రావడంతో శారీరక శ్రమ చేయలేవని చెప్పి ఉద్యోగం నుంచి తొలగించారు. అక్కడితో ఆయన జీవితం ఆగిపోలేదు.ఆ తర్వాత తెలిసిన విషయం తనను ఆశ్చర్యపరిచిందని ఆస్థా తెలిపింది. నోయిడా ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలో సుమారు రూ.80 లక్షల విలువైన రెండు ఫ్లాట్లు ఆయన పేరిట ఉన్నాయి. వాటి నుంచి ప్రతి నెలా రూ.80 వేల అద్దె వస్తోంది. బిహార్‌లో పూర్వీకుల ఆస్తి కూడా ఉంది. అయినా ఇంట్లో కూర్చోవడం ఆయనకు ఇష్టం లేదు.రోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉబెర్ నడుపుతూ నెలకు మరో రూ.50 వేల వరకు సంపాదిస్తున్నట్లు ఆస్థా తన పోస్టులో పేర్కొంది. గుండెపోటు వచ్చిందని తాను పనికిరానివాడిని కాదని ప్రపంచానికి చూపించాలన్నదే తన లక్ష్యమని డ్రైవర్ చెప్పినట్లు వెల్లడించింది. తన ఇద్దరు కుమార్తెల భవిష్యత్తు కోసం ఆ రెండు ఫ్లాట్లను దాచిపెట్టానని కూడా ఆయన చెప్పినట్లు పేర్కొంది.

పది మందిలో ప్రత్యేకంగా కనిపించాలనే మనస్తత్వం ఉన్న వాళ్లు టాటూలు వేయించుకుంటారు. అయితే, టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా అనే అంశం చాన్నాళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. టాటూలు వేసేందుకు ఉపయోగించే సూదులు అపరిశుభ్రంగా ఉండడం, ఒకరికి వాడిన సూదులు మరొకరికి వాడడం వంటి కారణాలతో హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి వైరస్ లు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, నిపుణులు ఏం చెబుతున్నారో ఓసారి చూద్దాం.



# టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా?... నిపుణులు ఏం చెబుతున్నారంటే...!

**టాటూ వేయించుకునే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు**

శరీరంపై టాటూ వేయించుకోవాలనుకునే ప్రదేశంలో వారం ముందు నుంచి మాయిశ్చరైజర్ రాయడం ప్రారంభించాలి.
చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తగినంత నీరు త్రాగాలి.
టాటూ వేయించుకునే నాలుగు రోజుల ముందు వరకు ఆ ప్రాంతంలో వాక్సింగ్ లేదా ఎపిలేషన్ చేయకూడదు.
సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుకోవాలి.
టాటూ వేయించుకునే 24 గంటల ముందు ఆల్కహాల్ లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదు.
అపాయింట్‌మెంట్‌కు ముందు బాగా తినాలి.

**టాటూ వేసిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు**

టాటూ వేసిన తర్వాత 10 రోజుల వరకు వ్యాయామం మరియు క్రీడలకు దూరంగా ఉండాలి. మూడు వారాల వరకు స్విమ్మింగ్, బీచ్‌లు, బాత్‌టబ్‌లు మరియు జాకుజీలను నివారించాలి. చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచుకోవాలి. టాటూ ఆర్టిస్ట్ ఇచ్చిన సూచనలను పాటించాలి.

**టాటూలు సురక్షితమేనా?**

సరైన పద్ధతిలో, తగిన జాగ్రత్తలతో టాటూలు వేయించుకుంటే సురక్షితమే. టాటూ వేసే స్టూడియో పరిశుభ్రంగా ఉండాలి. రంగుల్లో కొన్ని రంగులు అలెర్జీ కారకాలను కలిగి ఉంటాయి. కాబట్టి రంగు టాటూ వేయించుకునే ముందు జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు టాటూ వేయించుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

**ఏ టాటూలు ఎక్కువగా నొప్పి కలిగిస్తాయి?**

వేళ్ళపై, అరచేతుల్లో, పాదాలపై, మోకాళ్ళపై, మోచేతులపై, వెన్నెముకపై మరియు నడుముపై వేసే టాటూలు ఎక్కువగా నొప్పిని కలిగిస్తాయి. ముంజేతులు మరియు పక్కటెముకలపై వేసే టాటూలు తక్కువ నొప్పిని కలిగిస్తాయి.

**టాటూలు వెలిసిపోకుండా ఎలా నివారించాలి?**

కాలక్రమేణా టాటూ సిరా విచ్ఛిన్నమవుతుంది. టాటూలు వాటి సంతృప్తతను మరియు స్పష్టతను కోల్పోతాయి. సూర్యరశ్మి, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, టాటూ వేసే ప్రదేశం మరియు పరిమాణం వంటి అంశాలు కూడా టాటూ వెలిసిపోవడానికి కారణమవుతాయి.

టాటూ వేసిన తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల రంగు మారకుండా కాపాడుకోవచ్చు. కీళ్ళు మరియు చర్మపు ముడతలు దగ్గర చిన్న టాటూలు వేయించుకోకపోవడం మంచిది.

**ప్రస్తుతం ఏ టాటూలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి?**

యువత సాధారణంగా సన్నని గీతలతో ఉండే పాతకాలపు టాటూలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. సైబర్ సిగిల్స్ కూడా ప్రస్తుతం చాలా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుత ట్రెండ్ ఏమిటంటే టాటూలను ప్రదర్శన కోసం కాకుండా సొంత సంతృప్తి కోసం వేయించుకుంటున్నారు.

# పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే... అర్థం ఏమిటో తెలుసా?

ప్రతి ఇంట్లో పిల్లలు అల్లరి చేయడం సాధారణమే...
పిల్లల అల్లరిని నియంత్రించడానికి తల్లిదండ్రులు కొప్పడటమూ తెలిసిందే...
కొందరు తల్లిదండ్రుల తీరును బట్టి పిల్లలు ఎలా ప్రవర్తిస్తారనేది తేల్చి చెబుతున్న మానసిక నిపుణులు



పిల్లలు అన్నాక అల్లరి చేయడం మామూలే. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల అల్లరిని కట్టడి చేయడానికి ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే మరీ తిట్టడం, కొట్టడం వరకు వెళుతుంటారు. అయితే, ఇలా తిట్టడం, కొట్టడం వల్ల పిల్లల ప్రవర్తనలో కొన్ని రకాల మార్పులు వస్తాయని పిల్లల మానసిక నిపుణులు చెబుతున్నారు. అత్యంత కఠినం (స్ట్రిక్ట్)గా వ్యవహరించే వారి పిల్లల్లో ప్రమాదకరమైన ప్రవర్తన అలవడుతుందని హెచ్చరిస్తున్నారు. పిల్లలపై తీవ్ర ఒత్తిడి, కఠినంగా వ్యవహరిండం వల్ల ఈ కింది లక్షణాలు ఏర్పడుతాయని సూచిస్తున్నారు.

**పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య**

పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటే... పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య తలెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోలేకపోతారని... ఉన్నట్టుండి కోపగించుకోవడం, గట్టిగా అరవడం వంటి లక్షణాలు పెరిగిపోతాయని స్పష్టం చేస్తున్నారు.

**అన్నీ దాచిపెట్టే అలవాటు**

తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తే... వారికి భయపడి అన్ని విషయాలను దాచిపెట్టే అలవాటు
పెంచుకుంటారని నిపుణులు చెబుతున్నారు. మంచి అయినా, చెడు అయినా ఓపెన్ గా చెప్పడానికి ఇష్టపడని వ్యక్తులుగా మారతారని స్పష్టం చేస్తున్నారు.

**ఎదురుతిరిగే మనస్తత్వం**

పిల్లలపై తీవ్రంగా ఒత్తిడి పెడితే, రూల్స్ పెడుతూ ఉంటే... ఎదురుతిరగడం, ఎదురు ప్రశ్నించడం మొదలవుతుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. తమ జీవితంపై పెత్తనం ఏమిటనే స్థాయికి ఇది చేరవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ఆత్మవిశ్వాసం లేమి...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం లోపిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల పిల్లలను తరచూ తిట్టడం, చెప్పినట్టు వినడం లేదని, ఆశించినట్టుగా చదవడం లేదని అతిగా ఒత్తిడి చేయడం మంచిది కాదని స్పష్టం చేస్తున్నారు.

**మానసికంగా ఆందోళన(యాంగ్జైటీ)కి లోనవడం...**

ఏవైనా చిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించడం వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఆందోళనకు (యాంగ్జైటీ)కి లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.

**ఎవరితోనూ కలవలేకపోవడం...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లలు ఎవరితోనూ కలవక, ఒంటరితనాన్ని ఇష్టపడేవారిగా ద
తయారవుతారని నిపుణులు చెబుతున్నారు. స్నేహితులనూ దూరం చేసుకుంటారని, భవిష్యత్తులో ఇంట్రావర్టులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.

**ప్రోత్సాహం లేక వెనుకబడిపోవడం**

తరచూ ఇది చేయలేదు, అది చేయలేదు, సరిగా చదవడం లేదంటూ తీవ్రంగా ఒత్తిడి చేసే తల్లిదండ్రుల వల్ల పిల్లల్లో మోటివేషన్ లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు ప్రోత్సాహం కరవై దేనిపైనా దృష్టిపెట్టక వెనుకబడిపోతుంటారని హెచ్చరిస్తున్నారు.

# లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో చివరి వన్డే.. చివరి నిమిషంలో భారత జట్టులో భారీగా మార్పులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో జరగబోయే మూడో అలాగే సిరీస్ నిర్ణయాత్మక వన్డే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టులో ఒక కీలక మార్పు చోటు చేసుకుంది. గాయపడిన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఎడమచేతి వాటం స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్ష్ దూబే ను జట్టులోకి చేర్చినట్లు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు అధికారికంగా ప్రకటించింది.

**సుందర్‌కు హ్యామ్‌స్ట్రింగ్ గాయం:**

కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్‌లో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ కుడి హ్యామ్‌స్ట్రింగ్ గాయానికి గురయ్యాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌కు పూర్తిగా దూరమయ్యాడు. బీసీసీఐ దీనిపై స్పందిస్తూ, వాష్టింగన్ తదుపరి చికిత్స కోసం స్కాన్‌లు చేయించుకుని, నిపుణుల సలహా తీసుకోనున్నాడని తెలిపింది. అతను పూర్తిగా కోలుకోవడానికి మరో రెండు వారాల విశ్రాంతి అవసరమని వైద్య వర్గాలు పేర్కొన్నాయి.

**అంతర్జాతీయ వేదికపై హర్ష్ దూబే ప్రదర్శన:**

యువ ఆల్‌రౌండర్ హర్ష్ దూబేకు ఇంగ్లాండ్ కండిషన్స్‌లో తన ప్రతిభను నిరూపించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశం. జూన్ నెలలో ధర్మశాలలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా దూబే వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో 47 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి అందరినీ ఆకట్టుకున్నాడు. ఇటీవల శ్రీలంకలో జరిగిన రెడ్-బాల్ సిరీస్‌లో ఇండియా 'ఎ' విజయం సాధించడంలోనూ దూబే కీలక పాత్ర పోషించాడు. అక్కడ 4 వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో 30, 29 పరుగులతో రాణించాడు. ప్రస్తుతం వన్డే జట్టులోని స్పిన్ విభాగంలో అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లతో దూబే జతకట్టనున్నాడు.

**లార్డ్స్ మ్యాచ్ ముగియగానే జింబాబ్వే టూర్‌కు పయనం:**

ఆదివారం లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్ ముగిసిన వెంటనే హర్ష్ దూబే నేరుగా జింబాబ్వే వెళ్లనున్నాడు. అక్కడ జూలై 23 నుంచి హరారే వేదికగా ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో అతను పాల్గొంటాడు. ఈ సిరీస్‌లోని మిగిలిన రెండు మ్యాచ్‌లు జూలై 25, 26 తేదీలలో హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి.

**భారత్ స్క్వాడ్:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే.

# భారత్, ఇంగ్లాండ్ ప్లేయర్ల చేతులకు బ్లాక్ బ్యాండ్స్.. ఎందుకో తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్ ప్రారంభానికి ముందు మైదానంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరైన వెస్టిండీస్ లెజెండ్ సర్ గార్ఫీల్డ్ సోబర్స్ ఇటీవల కన్నుమూశారు. ఆయనకు గౌరవ సూచకంగా భారత్, ఇంగ్లాండ్ ఆటగాళ్లు తమ చేతులకు నల్లటి రిబ్బన్లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు.

**నిమిషం పాటు మౌనం.. లార్డ్స్‌లో ఉద్వేగభరిత క్షణాలు:**

మ్యాచ్ ప్రారంభానికి ముందు లార్డ్స్ స్టేడియంలోని ఇరు జట్ల ప్లేయర్స్, అంపైర్లు, స్టేడియం సిబ్బంది, అభిమానులు అందరూ కలిసి సర్ గార్ఫీల్డ్ సోబర్స్ జ్ఞాపకార్థం ఒక నిమిషం పాటు మౌనం (వీఱఅఅబ్వ'ం ంఱశ్రీవఅఛవ) పాటించారు. 89 ఏళ్ల వయసులో ఆయన మరణించడం క్రికెట్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో ఆటగాళ్లు ఆయనకు అర్పించిన నివాళి క్రికెట్ అభిమానులను కలచివేసింది.

**అంతర్జాతీయ క్రికెట్‌పై చెరగని ముద్ర:**




మాజీ వెస్టిండీస్ కెప్టెన్ అయిన సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అంతర్జాతీయ క్రికెట్‌పై వేసిన ముద్ర సామాన్యమైనది కాదు.. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా అన్ని రంగాలలోనూ అద్భుతాలు సృష్టించిన ఆయన ఆటతీరు తరతరాల క్రికెటర్లకు రోల్ మోడల్‌గా నిలిచింది. క్రీడా ప్రపంచం మొత్తం ఆయన సేవలను స్మరించుకుంటున్న తరుణంలో, ఈ లార్డ్స్ వన్డే ద్వారా ఆటగాళ్లు తమ సెంటిమెంట్‌ను చాటుకున్నారు.

ఈ ఉద్వేగభరిత నివాళి అనంతరం భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య సిరీస్ నిర్ణయాత్మక పోరు ప్రారంభమైంది. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ 1--1తో సమంగా నిలిచింది. ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేస్తోంది. సర్ గార్ఫీల్డ్ సోబర్స్ మరణం తెచ్చిన శోకసంద్రంలోనే ఇరు జట్లు క్రీడాస్ఫూర్తితో ఈ మెగా ఫైట్‌ను మొదలుపెట్టాయి.

# చరిత్ర సృష్టించిన సింధు: జపాన్ ఓపెన్ టోర్నీ విజేతగా భారత స్టార్ షట్లర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టోక్యో: భారత స్టార్ షట్లర్ పీవీ సింధు జపాన్ ఓపెన్ టోర్నీ 2026 విజేతగా నిలిచింది. ఆదివారం (జులై 19) జరిగిన ఉమెన్స్ సింగిల్స్ ఫైనల్ పోరులో ప్రపంచ ఛాంపియన్ అకానె యమగుచిపై 21-17, 21-17 తేడాతో సింధు చారిత్రాత్మక విజయం సాధించింది. తద్వారా తన ఏడేళ్ల మేజర్ టైటిల్ నిరీక్షణకు తెరదించడంతో పాటు జపాన్ ఓపెన్ టోర్నీ టైటిల్ గెల్చుకున్న తొలి భారత మహిళా షట్లర్‌గా తెలుగు తేజం సింధు నయా చరిత్ర సృష్టించింది. జపాన్ ఓపెన్ టోర్నీగా విజేతగా నిలిచిన పీవీ సింధుకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**వరుస సెట్లలో మట్టికరిపించిన సింధు:**

ఆదివారం (జులై 19) జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో మెరుపుల్లాంటి స్మాష్?లు, వ్యూహాత్మక డ్రాప్ షాట్‌లతో మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన యమగూచిపై సింధు పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ఆట మొదటి నుంచి ఎండింగ్ వరకు ఎక్కడా కొంచెం కూడా ఒత్తిడికి గురికాకుండా సింధు చాలా దూకుడుగా ఆట కొనసాగించింది.

సొంత గడ్డపై యమగుచిని కేవలం 50 నిమిషాల్లోనే భారత షట్లర్ మట్టికరిపించింది. యమగూచి ప్రతిఘటించే ప్రయత్నం చేసిన సింధు ఆ అవకాశం ఇవ్వలేదు. 21-17, 21-17 తేడాతో వరుస సెట్లలో భారత షట్లర్ విజయం సాధించింది. తద్వారా తొలిసారి జపాన్ ఓపెన్ టైటిల్?ను సింధు కైవసం చేసుకుంది. అంతేకాకుండా ఈ టైటిల్ గెలిచిన తొలి భారత మహిళా షట్లర్ గా సింధు రికార్డ్ క్రియేట్ చేసింది. 2019లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ గెలిచిన తర్వాత ఆమె గెలుచుకున్న మేజర్ టైటిల్ ఇదే. దీంతో మేజర్ టైటిల్ కోసం సింధు ఏడేళ్ల నిరీక్షణ ముగిసింది. ఈ విజయంతో యమగుచిపై తన హెడ్-టు-హెడ్ రికార్డ్?ను సింధు 16-14కు పెంచుకుంది.

## మాధురీ జైన్ జగన్ గందరగోళం లో ప్రశాంతత నెలకొంది



# టైగర్ వర్సెస్ పఠాన్: బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మల్టీస్టారర్ పూర్తిగా ఆగిపోయినట్టేనా?



భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ యాక్షన్ ఫ్రాంఛైజీగా వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లో భారీ సినిమాలను యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బాలీవుడ్ టాప్ సూపర్‌స్టార్స్ షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లను ఒకే స్క్రీన్‌పై పూర్తిస్థాయిలో చూపించి.. నెవ్వర్ బిఫోర్ అనిపించేలా సరికొత్త రికార్డులను సృష్టించాలని -టైగర్ వర్సెస్ పఠాన్- అనే భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. పఠాన్ గ్రాండ్ సక్సెస్ అయ్యాక వైఆర్‌ఎఫ్ ఉత్సాహం ఇది. అయితే గత కొంతకాలంగా ఈ సినిమాకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో.. అసలు ఈ క్రేజీ ప్రాజెక్ట్ బడ్జెట్ సహా రకరకాల కారణాల వల్ల పూర్తిగా ఆగిపోయినట్టేనా? అనే అనుమానాలు ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి.వైఆర్‌ఎఫ్ సంస్థకు ఈ డ్రీమ్ ప్రాజెక్ట్ విషయంలో ఆది నుంచి ఏదో ఒక అడ్డంకి ఎదురవుతూనే ఉంది. ముఖ్యంగా పఠాన్ తర్వాత షారూఖ్ అతిథిగా సల్మాన్ నటించిన టైగర్ 3 ఆశించిన విజయాన్ని సాధించలేదు. ఇటీవలి కాలంలో వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి వచ్చిన భారీ బడ్జెట్ చిత్రం -ఆల్ఫా- బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేక తీవ్ర పరాజయాన్ని చవిచూసింది. ఈ వరుస ఫ్లాప్‌ల వల్ల నిర్మాణ సంస్థ ప్రస్తుతం తీవ్రమైన నీరసంలో- ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బ్యాక్-టు-బ్యాక్ పడిన ఈ పంచ్‌ల వల్ల ఖాన్‌లిద్దరినీ కలిపి సినిమా చేసే సాహసం వైఆర్‌ఎఫ్ ప్రస్తుతానికి చేయలేకపోతోందని బాలీవుడ్ టాక్.ఈ సినిమా పట్టాలెక్కకపోవడానికి ప్రధాన కారణం భారీ బడ్జెట్ - స్టార్ల రెమ్యునరేషన్స్ అని విశ్లేషకులు చెబుతున్నారు. నేటి రోజుల్లో షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర స్టార్లు ఒక్కో సినిమాకు కేవలం పారితోషికంగానే దాదాపు 100 కోట్ల రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా.. సినిమా లాభాల్లో కూడా భారీగా వాటాలు తీసుకుంటున్నారు. ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్ల పారితోషికాలకే భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తే..నిర్మాణ సంస్థకు మిగిలేది ఏమీ ఉండదని ఒక అంచనా.

పైగా ఈ ఇద్దరు మాస్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో చూపించాలంటే కేవలం మేకింగ్ కోసమే 500 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించాల్సి ఉంటుంది. ఒకవేళ ఇంత భారీ బడ్జెట్‌తో సినిమా తీసినా.. పాన్ ఇండియా స్థాయిలో ఆశించిన మేర భారీ విజయం దక్కకపోతే ఆ పెట్టుబడిని తిరిగి రికవరీ చేయడం అంత సులువైన పని కాదు. ఇటీవలి పరాజయాల నేపథ్యంలో.. మార్కెట్ లెక్కలను బేరీజు వేసుకుంటున్న యష్ రాజ్ ఫిల్మ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఇంతటి భారీ పెట్టుబడులు పెట్టేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే -టైగర్ వర్సెస్ పఠాన్- స్క్రిప్ట్ వర్క్- బడ్జెట్ రీ-వర్క్ దశలోనే ఆగిపోయిందని.. దీనిపై ఎలాంటి కదలికలు లేవని సమాచారం. మరి వైఆర్‌ఎఫ్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను బడ్జెట్ తగ్గించి కొద్దిరోజుల తర్వాత మళ్లీ పట్టాలెక్కిస్తుందా? లేక రిస్క్ ఎందుకని శాశ్వతంగా పక్కనబెట్టేస్తుందా? అనేది వేచి చూడాలి. ఏదేమైనా షారూఖ్-సల్మాన్‌ల అసలైన యాక్షన్ బాటిల్‌ను థియేటర్లలో చూడాలనుకున్న సగటు సినిమా అభిమానులకు మాత్రం ఈ న్యూస్ కాస్త నిరాశ కలిగించే విషయమే.

## ప్రగ్యా జైస్వాల్ ఇష్టమైన రంగులో రాత్రి



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965